AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY




epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily
సంపుటి : 14 సంచిక : 215 | శుక్రవారం 5, ఏప్రిల్ 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00

## కవిత చిన్న కొడుకు ఒంటిరిగా ఏం లేదు: ఈడీ తరపున న్యాయవాది



న్యూఢిల్లీ,అక్షిత ప్రతినిధి :

ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో అరెస్ట్ అయిన ఎమ్మెల్సీ కవిత మధ్యంతర బెయిల్ పిటిషన్‌పై గురువాం ఢిల్లీ కోర్టులో వాదనలు కొనసాగుతున్నాయి. కవిత తరపున సీనియర్ కౌన్సిల్ అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించగా... ఈడీ తరపున న్యాయవాది జోయబ్ హెూస్సేన్ వాదనలు వినిపించారు. కవిత కుమారుడికి పరీక్షలు ఉన్నాయని.. అందుకే బెయిల్ మంజూరు చేయాలని కోరుతున్నామని కవిత తరపు న్యాయవాది కోర్టును కోరారు. అయితే కవితకు బెయిల్‌ను ఈడీ పూర్తిగా వ్యతిరేకించింది. అవినీతి కార్యకలాపాల్లో ఉన్న మహిళకు బెయిల్ ఇవ్వకూడదని.. బెయిల్ ఇస్తే ఆధారాలు, సాక్షాలను ప్రభావితం చేస్తారని కోర్టుకు లాయర్ తెలిపారు.

## జగ్జీవన్ రామ్ జీవితం
# స్ఫూర్తిదాయకం
### జయంతి సందర్భంగా స్మరించుకున్న సిఎం రేవంత్



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధాన మంత్రి బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బాబూ జగ్జీవన్ రామ్ 117వ జయంతిని పురస్కరించుకొని బాబూజీ సేవలను సీఎం రేవంత్ స్మరించుకున్నారు. అత్యంత పేదరికంలో జన్మించిన జగ్జీవన్‌రామ్ అకుంఠిత దీక్షతో అత్యున్నత స్థానానికి ఎదిగారని పేర్కొన్నారు. జాతీయోద్యమం లో పాల్గొన్న ఆయన రాజ్యాంగ పరిషత్ సభ్యునిగానూ సేవలందించారని, స్వాతంత్యాన్రం తరం తొలి ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ మంత్రివర్గంలో తొలి కార్మిక శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించి కార్మిక సంక్షేమానికి పాటుపడ్డారన్నారు. కార్మిక పక్షపాతిగా గుర్తింపు పొందిన బాబూజీ రెండు దఫాలు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగానూ సేవలు అందించారని తెలిపారు. దేశవ్యాప్తంగా కరవు తాండవిస్తు న్నప్పుడు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా హరిత విప్లవం విజయవంతంలో కీలక పాత్ర పోషించారని ప్రశంసించారు. అంటరానితనం, కుల వివక్ష నిర్మూలనకు బాబూజీ పోరాడారని, దళితుల అభ్యున్నతికి ఎంతగానో పాటుపడ్డారని సీఎం పేర్కొన్నారు. జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగిస్తామన్నారు.



## వర్షపాతం కారణంగా అడుగంటిన జలాలు

తెలంగాణలో తక్కువ వర్షపాతం కారణంగా భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయని.. అందరూ నీటిని పొదుపుగా వాడుకోవాలని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అన్నారు.

వార్త 2లో



వార్త 2లో

## నేత కార్మికులపై
# కాంగ్రెస్ కక్ష

### వారి ఉపాధిపై దెబ్బకొట్టిన సర్కార్
### కాంగ్రెస్ రాకతో చీకట్లు అలముకున్నాయి
### వెంటనే ఆదుకునే ఏర్పాట్లు చేయాలి
### సిఎం రేవంత్ రెడ్డికి కెటిఆర్ బహిరంగ లేఖ

నేతన్నలపై కాంగ్రెస్ సర్కారు కక్ష కట్టిందని, ఎందుకింత కక్ష అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. నేతన్నలు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ఆదుకోరా?... కార్మికులు రోడ్డున పడ్డా కనికరించరా?.. అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు.

## జులైలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై సదస్సు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :



ఆర్టిఫిషయల్ ఇంటెలిజెన్స్‌పై విస్తృత పరిశోధనలు, ఆవిష్కరణలను ప్రోత్సహిస్తామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. గురువారం హైదరాబాద్‌లో టెక్‌హబ్‌ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. జులైలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై సదస్సు నిర్వహిస్తామన్నారు. ఏఐ సిటీకి 200 ఎకరాలు కేటాయించామన్నారు. అలాగే స్కిల్ వర్సిటీ ఏర్పాటు చేసి ఐటీ పరిశ్రమ అవసరాలు తీరుస్తామని పేర్కొన్నారు. సాఫ్ట్‌వేర్ పరిశ్రమను రాష్ట్రమంతా విస్తరించేలా చేయడమే తమ లక్ష్యం అన్నారు.



## రాహుల్ ఆస్తుల విలువ 20కోట్లు
### సొంత ఇల్లు, వాహనం లేదని అఫిడవిట్

సీనియర్ రాహుల్ గాంధీ లోక్‌సభ ఎన్నికల్లో వయనాడ్ నుంచి పోటీ చేయనున్నారు. బుధవారం ఆయన నామినేషన్‌తో పాటు ఆ ఆస్తులకు సంబంధించిన అఫిడవిట్ దాఖలు చేశారు.

వార్త 2లో



### రాజ్యసభ సభ్యురాలిగా సోనియా ప్రమాణం

వార్త 2లో

## ఆర్గానిక్ ప్రమాద బాధితులకు
# హరీష్ పరామర్శ

### మృతుల కుటుంబాలకు 50 లక్షలు ఇవ్వాలని డిమాండ్





## కేజ్రీవాల్‌కు ఢిల్లీ కోర్టులో ఊరట
### సిఎం పదవి తొలగించాలన్న పిటిషన్ తిరస్కరణ

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటూ తిహార్ జైలులో ఉన్న సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు కోర్టులో ఊరట లభించింది. జైలులో ఉన్న ఆయనను సీఎం పదవి నుంచి తొలగించాలని దాఖలైన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు గురువారం రోజున తిరస్కరించింది.

వార్త 2లో

## స్టీఫెన్ రవీంద్రపై సీఎంకు గంగాధర్ ఫిర్యాదు

### తన సస్పెన్షన్ అక్రమం

హైకోర్ట్ ఆదేశాలు భేఖాతర్

పోలీసు శాఖలో కలకలం



వార్త 6లో

## ఈ సారైన ఓటింగ్
# శాతం పెరగాలి..



వార్త 2లో

హైదరాబాద్ నగరంలో ఎప్పుడు 40 శాతానికి మించి ఓటింగ్ శాతం నమోదు కావడం లేదని కిషన్ రెడ్డి అన్నారు. మనం దృష్టి సారించాలి ఓటింగ్ పర్సంటేజ్ పెంచాలన్నారు. అంబర్ పేట్ నియోజకవర్గం కాచిగూడ డివిజన్ పర్యటనలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పర్యటించారు.

## పోలీసులు విస్తృత తనిఖీలు
### 25 లక్షల నకిలీ నోట్లు పట్టివేత

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

రంగారెడ్డి జిల్లా బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రూ. 25 లక్షల నకిలీ నోట్లను మహేశ్వరం ఎస్ఓటి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎన్నికల తరుణంలో ఇలా నకిలీ నోట్లు పట్టుబడడం కలకలం సృష్టించుతోంది. వాహనాలు తనిఖీ చేస్తుండగా బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ రూ. 25 లక్షల నకిలీనోట్లు దొరికాయి. వాటిని మహారాష్ట్ర నుంచి తీసుకొస్తున్నట్లు, నలుగురు నిందితులను అరెస్టు చేశారు.

# నేత కార్మికులపై కాంగ్రెస్ కక్ష

### వారి ఉపాధిపై దెబ్బకొట్టిన సర్కార్
### కాంగ్రెస్ రాకతో చీకట్లు అలముకున్నాయి
### వెంటనే ఆదుకునే ఏర్పాట్లు చేయాలి
### సిఎం రేవంత్ రెడ్డికి కెటిఆర్ బహిరంగ లేఖ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

నేతన్నలపై కాంగ్రెస్ సర్కారు కక్ష కట్టిందని, ఎందుకింత కక్ష అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. నేతన్నలు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ఆదుకోరా?... కార్మికులు రోడ్డున పడ్డా కనికరించరా?.. అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. ఈ సందర్భంగా గురువారం ఆయన హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ.. పదేళ్ల తరువాత సమైక్యరాష్ట్రం నాటి సంక్షోభం తెలంగాణలో ఏర్పడిందని అన్నారు. నేతన్నల బతుకులు ఆగం అయ్యేలా కాంగ్రెస్ విధానాలు ఉన్నాయని, నేతన్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం అర్డర్లు అపేసిందని మండిపడ్డారు. గతంలో మాదిరిగా నేతన్నలకు చేతినిండా అర్డర్లు వేంటనే ఇవ్వాలని, బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇవ్వడంతోపాటు ఎన్నికల కోడ్ వల్ల ఆపిన పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. చేనేత మిత్రా వంటి పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం పక్కన పెట్టిందని.. ప్రస్తుతం అందుతున్న అన్నీ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. అవసరం అయితే మరింత సాయం చేయాలని సూచించారు. కేవలం గత ప్రభుత్వంపై దుగ్ధతతో నేతన్నల పొట్ట కొట్టడం సరైంది కాదన్నారు. రైతన్న మాదిరే, నేతన్నలు ఆత్మహత్యలు చేసుకోవడం అత్యంత బాధకరమని, వస్త్ర పరిశ్రమను ఆదుకోకపోతే కాంగ్రెస్ సర్కార్ భారీ మూల్యం చెల్లించక తప్పదని కేటీఆర్ అన్నారు. ఈ పదేండ్లలో నేతన్నలకు చేతి నిండా పని కల్పిస్తే.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సమైక్య రాష్ట్రంలో నాటి సంక్షోభం నెలకొందని ఆయన పేర్కొ న్నారు. నేతన్నలకు ఆర్డర్లు ఆపడం సరికాదన్నారు. బీఆర్ఎస్ హయాంలో మాదిరే నేతన్నలకు చేతి నిండా పని కల్పించాలని కోరారు.

# వర్షపాతం కారణంగా అడుగంటిన జలాలు

### పొదుపుగా వాడుకుంటేనే మనుగడ: వివేక్

**పెద్దపల్లి, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణలో తక్కువ వర్షపాతం కారణంగా భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయని.. అందరూ నీటిని పొదుపుగా వాడుకోవాలని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అన్నారు. ఈ సంవత్సరం 60శాతం వర్షాలు తక్కువ పడ్డాయని...అందుకే భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయని చెప్పారు. దీంతో ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. అందరూ నీటిని పొదుపుగా వాడుకోవాలి.. ముంబై లాంటి నగరాల్లో కూడా నీటి కష్టాలు తప్పడం లేదని ఆయన చెప్పారు. గురువారం జిల్లాలోని ధర్మారం మండలం కమ్మరిఖాన్ పెట్ ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి,పెద్దపల్లి పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ, మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామ కృష్ణ రెడ్డిలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేక్ మీడియాతో మాట్లాడుతూ.. ప్రజల సమస్యల పరిష్కారం కోసం అందరం కలిసికట్టుగా పని చేస్తామని చెప్పారు. ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో అందరూ బాగుండాలన్నారు. సంవత్సరం క్రితం ఆలయ అభివృద్ధి కోసం గౌడ కులస్తులు తనతో చర్చించారని... వాళ్లు తనను ఎప్పుడు మర్చిపోలేదన్నారు. ఆలయాన్ని అద్భుతంగా నిర్మించారని.. ఆలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మనకు బాధలు వస్తే దేవుడిని మొక్కుతం, పూజలు చేస్తాం.. ఇలాంటి సాంస్కృతి ఏ దేశంలో లేదని అన్నారు. నాలుగేండ్లు మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డితో కలిసి ప్రజల కోసం పనిచేశామన్నారు. ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో అప్పుల రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అభివృద్ధి చేస్తామని వంశీకృష్ణ అన్నారు.

# రాహుల్ ఆస్తుల విలువ 20కోట్లు

### సొంత ఇల్లు, వాహనం లేదని అఫిడవిట్

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ సీనియర్ రాహుల్ గాంధీ లోక్‌సభ ఎన్నికల్లో వయనాడ్ నుంచి పోటీ చేయనున్నారు. బుధవారం ఆయన నామినేషన్‌తో పాటు ఆఆస్తులకు సంబంధించిన అఫిడవిట్ దాఖలు చేశారు. ఆయన మొత్తం ఆస్తుల విలువ రూ.20 కోట్లు. సొంత వాహనం,ప్లాట్ లేవని ఆ అఫిడవిట్‌లో పేర్కొన్నారు. ఈ రూ.20 కోట్లలో చరాస్తులు రూ.9.24 కోట్లు. ఇందులో రూ.55 వేల నగదు, రూ.26.25 లక్షల బ్యాంకు డిపాజిట్‌లు, బాండ్‌లు, షేర్‌ల విలువ రూ.4.33 కోట్లు, మ్యూచ్యువల్ ఫండ్స్ విలువ రూ.3.81 కోట్లు, రూ.15.21 లక్షల విలువైన గోల్డ్ బాండ్స్, రూ.4.20 లక్షల విలువైన బంగారు ఆభరణాలున్నట్లు అఫిడవిట్‌లో రాహుల్ గాంధీ ప్రస్తావించారు. ఇక స్థిరాస్తుల విషయానికొస్తే...వీటి విలువ రూ.11.15 కోట్లుగా ఉంది. ఢిల్లీలోని మెహరౌలీలో వ్యవసాయ భూమి ఉంది. ఈ భూమిని రాహుల్‌తో పాటు ప్రియాంక గాంధీ కలిసి కొనుగోలు చేశారు. గురుగావ్‌లో సొంతగా ఆఫీస్ ఉందని అఫిడవిట్‌లో తెలిపారు. ప్రస్తుతం ఈ భూమి విలువ రూ.9 కోట్లుగా ఉంది. అయితే...ఈ భూమి వారసత్వంగా వచ్చినట్టు వివరించారు. తనపై ఉన్న పోలీస్ కేసుల గురించీ అందులో ప్రస్తావించారు. ఇందులో ఓ పోక్సో కేసు కూడా ఉంది. సోషల్ మీడియాలో అత్యాచార బాధితారులి కుటుంబ సభ్యుల వివరాలు బయట పెట్టినందుకు ఈ కేసు నమోదైంది. బీజేపీ నేతలు వేసిన పరువు నష్టం దావా కేసులూ ఆయనపై ఉన్నాయి. 2019 లోక్‌సభ ఎన్నికల్లోనూ రాహుల్ గాంధీ వయనాడ్ నుంచే పోటీ చేసి గెలుపొందారు. ఈ సారి ఆయనకు పోటీగా సీపీఐ నేత అన్నీ రాజా, బీజేపీ చీఫ్ కే సురేంద్రన్ బరిలోకి దిగారు.

# రాజ్యసభ సభ్యునిగా వద్దిరాజు ప్రమాణం

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

:రాజ్యసభ సభ్యులుగా రెండో సారి ఏకగ్రీవంగా ఎన్నికైన వద్దిరాజు రవిచంద్ర గురువారం ప్రమాణస్వీకారం చేశారు. పార్లమెంట్ ప్రాంగణంలో గురువారం ఉదయం ఆయన చేత ఉప రాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధనఖర్ ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ ధనఖర్, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి పీయూష్ గోయల్, రాజ్యసభ సభ్యులు పలువురు రవిచంద్రకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం ఇనుగుర్తి గ్రామంలో 1964 మార్చి 22న జన్మించిన వద్దిరాజు.. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా వరంగల్ ఈస్ట్ స్థానం నుంచి పోటీ చేసి ఓటమిపాలయ్యారు. అనంతరం బీఆర్ఎస్‌లో చేరారు. గతంలో బండ ప్రకాశ్ రాజ్యసభకు రాజీనామా చేయడం వల్ల ఖాళీ అయిన రాజ్యసభ సీటు వద్దిరాజును వరించిన విషయం తెలిసిందే. 2022 మే 24న ఈ పదవికి ఎన్నికైన వద్దిరాజు కేవలం రెండేండ్లే ఎంపీగా కొనసాగారు. ఇటీవలే వద్దిరాజు పదవీకాలం పూర్తవడంతో ఆయనకు మరోసారి కేసీఆర్ అవకాశం కల్పించారు.

# కేజ్రీవాల్‌కు ఢిల్లీ కోర్టులో ఊరట

### సిఎం పదవి తొలగించాలన్న పిటిషన్ తిరస్కరణ

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటూ తిహార్ జైలులో ఉన్న సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు కోర్టులో ఊరట లభించింది. జైలులో ఉన్న ఆయనను సీఎం పదవి నుంచి తొలగించాలని దాఖలైన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు గురువారం రోజున తిరస్కరించింది. సీఎం పదవిలో కొనసాగాలా వద్ద అనే అంశం కేజ్రీవాల్ వ్యక్తిగతంగా నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది కోర్టు తెలిపింది. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఈడీ కస్టడీలో ఉన్నందున కేజ్రీవాల్‌ను సీఎం పదవి నుంచి తొలగించాలని కోరుతూ వారం రోజుల క్రితం ఢిల్లీ హైకోర్టులో పిల్ దాఖలైంది.హిందూ సేన జాతీయ అధ్యక్షుడు, సామాజిక కార్యకర్త విష్ణు గుప్తా ఈ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. ఈ అంశంలో ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని తెలిపింది. దీనిపై దిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ లేదా రాష్ట్రపతి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని జస్టిస్ మన్మోహన్, జస్టిస్ మన్మీత్ ప్రీతమ్ సింగ్ అరోడాతో కూడిన బెంచ్ తెలిపింది. దీంతో జైలు నుంచే బాధ్యతలు నిర్వర్తించే అవకాశం కేజ్రీవాల్‌కు కలిగింది. కాగా ఢిల్లీ సీఎంగా కేజ్రీవాల్‌ను తొలగించాలంటూ పిల్ దాఖలు కావడం ఇది రెండోసారి కావడం గమనార్హం. . సూరజ్ సింగ్ యాదవ్ అనే వ్యక్తి మార్చి28న పిటిషన్ దాఖలు చేయగా దానిని న్యాయస్థానం కొట్టివేసింది.

# రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి

**విశాఖపట్టణం, అక్షిత ప్రతినిధి :**

విశాఖపట్నం జిల్లా పెందుర్తి మండలం అక్కిరెడ్డిపాలెంలో గురువారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది. వ్యాన్‌ను లారీ ఢీకొట్టడంతో ముగ్గురు మృతి చెందగా మరో పది మంది తీవ్రంగా గాయపడడంతో కెజిహెచ్ ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా క్రేన్ సహాయంతో పక్కకు తొలగించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఆర్గానిక్ ప్రమాద బాధితులకు హరీష్ పరామర్శ




**సంగారెడ్డి, అక్షిత ప్రతినిధి :**

ఆర్గానిక్ పరిశ్రమ పేలుడులో క్షతగాత్రులై ఎంఎన్ఆర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, సునీత లక్ష్మారెడ్డి, మెదక్ భారాస అభ్యర్థి వెంకటరామరెడ్డి పరామర్శించారు. మృతుల కుటుంబాలకు రూ.50 లక్షలు, క్షతగాత్రులకు రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. మృతి చెందినవారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలన్నారు. బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సంస్థ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. తక్షణమే ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి క్షతగాత్రులు ఎక్కడెక్కడున్నారో లెక్కతేల్చాలన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మృతుల కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, ఇలాంటి ఘటనలు మరోసారి జరగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రమాద ఘటనకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని, యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, మంత్రుల పరామర్శలు, కంటితుడుపు చర్యలు పనికిరావని చెప్పారు. సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని చందాపూర్ గ్రామ శివారులో ఎస్ బి ఆర్గానిక్ రసాయన పరిశ్రమలో బుధవారం బాయిలర్ ఆయిల్ రియాక్టర్ పేలి సంస్థ డైరెక్టర్‌తో సహా ఆరుగురు మృతి చెందిన విషయం తెలిసిందే.

# ఈ సారైన ఓటింగ్ శాతం పెరగాలి..

### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

హైదరాబాద్ నగరంలో ఎప్పుడు 40 శాతానికి మించి ఓటింగ్ శాతం నమోదు కావడం లేదని కిషన్ రెడ్డి అన్నారు. మనం దృష్టి సారించాలి ఓటింగ్ పర్సంటేజ్ పెంచాలన్నారు. అంబర్ పేట్ నియోజకవర్గం కాచిగూడ డివిజన్ పర్యటనలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అం దరూ పోలింగ్? లో పాల్గొనాలని పిలుపు ఇచ్చారు. ఈసారి దేశం, భవిష్యత్తు కోసం ఓటు వేయాలని కోరారు. దేశాభివృద్ధి కోసం ఓటు వేయాలని దీంతో మన భవిష్యత్ కూడా బాగుపడుతుందన్నారు. 2014కు ముందు 50 ఏళ్లు దేశాన్ని కాంగ్రెస్ పరిపాలించిందని అంటూ ఆ తర్వాత మోడీ దేశంలో ఎలాంటి మార్పులు తీసుకో చ్చారో చూడండి అని ఆయన పేర్కొన్నారు. అవినీతి రహిత పరిపాలన అందించిన మోడీ ప్రభుత్వ లక్ష్యమన్నారు. దేశ భద్రతను, దేశ ప్రతిష్టను ప్రపంచవ్యాప్తం చేశారన్నారు. మౌలిక వసతుల కల్పనకు పెద్దపీఠ వేసారు అంటూ వెల్లడించారు. ప్రతి ఒక్కరు ఓటు వేసేటప్పుడు ఒక్కసారి ఆలోచించండి అని కిషన్ రెడ్డి తెలిపారు. గతంలో పాకిస్తాన్ ప్రేరేపిత ఐఎస్ఐ ఉగ్రవాద సంస్థలు మన హైదరాబాద్ నగరంలో ఏ విధంగా బలపడ్డాయో అందరికి తెలుసన్నారు. .. లుంబినీ పార్కు, గోకుల్? ఛాట్?, దిల్? షుక్? నగర్ లాంటి ప్రదేశాల్లో మన బిడ్డల్ని పొట్టన పెట్టుకున్నారని, .. కర్ఫ్యూలు, మతకల్లాలు, బాంబుపేలుళ్లు ఉండేవన్నారు. కానీ, మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎలాంటి బాంబుదాడులు లేవని పేర్కొన్నారు. అలాగే, ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ఐదో ఆర్థిక అతి పెద్ద దేశంగా తీర్చిదిద్దారని ఆయన తెలిపారు. యూకే లాంటి దేశాలను కూడా వెనక్కి నెట్టేసి ఐదో స్థానంలోకి రావడం అభినందనీయమన్నారు. క్రమశిక్షణతోనే ఆర్థికంగా బలపడ్డామన్నారు. డిజిటల్? ట్రాన్జేక్షన్? చాలావరకూ పెరిగిందన్నారు. ఈ దేశంలో నిరక్ష్యరాస్యత ఉందని కాంగ్రెస్? నాయకులు మా ట్లాడారని అన్నారు. కానీ ఈ రోజు ప్రతీ చిన్న దుకాణంలో సాంకేతిక లావాదేవీలు పెరిగాయన్నారు. సాంకేతికతో ఆర్థిక లావాదేవీల్లో అమెరికాను కూడా మించిపోయామన్నారు. ఇక, రామ జన్మ భూమి, ఆర్టికల్? 370, మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇలాంటి అనేక సమస్యలను పరిష్కరించామన్నారు. సైనిక, ఆర్మీలో మహిళలకు అవకాశం కల్పించామని కిషన్ రెడ్డి తెలిపారు.

# ప్రపంచ పటంలో నిలిచిన ఫణిగిరి

### పురాతన నాణెళిలను పరిశీలించిన అధికారులు

**సూర్యాపేట,అక్షిత ప్రతినిధి :**

ప్రపంచ పటంలో నిలిచిన ఫణిగిరి బౌద్ధ క్షేత్రం తెలంగాణకే తలమానిక మని రాష్ట్ర పురావస్తు శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజారామయ్యర్ అన్నారు. సూర్యాపేట జిల్లా నాగారం మండలం ఫణిగిరి గ్రామంలో తవ్వకాల్లో ఇక్ష్వాకుల కాలంనాటి మట్టి పాత్రల్లో 3,730 సీసపు నాణెళిలు, రాతి పూసలు, సున్నపు రాతి విగ్రహాలు లభించాయి. ఈ సందర్భంగా వాటిని పురావస్తు శాఖ డైరెక్టర్ భారతీ హోలికేరితో కలిసి గురువారం పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఫణిగిరి బౌద్ధ క్షేత్రానికి తెలంగాణలో చాలా ప్రాముఖ్యత ఉందన్నారు. భారతదేశంలో ఇంతవరకు ఎక్కడా దొరకని 3,730 నాణెళిలు లభించాయని తెలిపారు. ఈ నాణెళిలు ఒకవైపు ఏనుగు, మరోవైపు ఉజ్జయిని గుర్తులు కలిగి ఉన్నాయి.ఇక్ష్వాకుల కాలం నాటి నాణెములుగా క్రీ.శే 2-4 శతాబ్దంగా నిర్ధారించినట్లు చెప్పారు. వీటిని వెలికితీయడంలో ఆర్కియాలజీ సిబ్బంది శ్రమ వెలకట్టలేనిదని ప్రశంసించారు. మన చారిత్రక సంపదను న్యూయార్క్‌లో ప్రదర్శించిన విషయాన్ని గుర్తు చేశారు. ఇది మన సంపద. దీనిని కాపాడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ఈ నేలలో ఉన్నటువంటి అమరావతి, నేలకొండపల్లి వంటి బౌద్ధ సంపద ఎక్కడ కూడా లేదన్నారు. చాడలో కూడా తవ్వకాలు ప్రారంభించామని పేర్కొన్నారు. ఫణిగిరి వైభవాన్ని చూసేందుకు విదేశీ పర్యాటకులు ఎంతో ఆసక్తి కనబరుస్తున్నారని పేర్కొన్నారు.

# మాదిగలకు సీట్ల కేటాయింపులో మొండిచేయి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై మాదిగ కులానికి చెందిన మేధావులు, విద్యార్థులు మండిపడుతున్నారు. అటు అసెంబ్లీ, ఇటు పార్లమెంట్ సీట్ల కేటాయింపులో మాదిగలను రేవంత్ రెడ్డి మోసం చేశారని ఆగ్రహం వెలిబుచ్చుతున్నారు. 75 శాతం జనాభా ఉన్న మాదిగలకు రేవంత్ మొండి చేయి చూపుతున్నారని, కాంగ్రెస్ పార్టీ భవిష్యత్‌లో మాదిగల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరిస్తున్నారు. తెలంగాణ లోక్‌సభ ఎన్నికల్లో అధిక శాతం ఉన్న మాదిగలకు ఒక్క ఎంపీ సీటు కూడా కేటాయించకపోవడంతో.. మాదిగ స్టూడెంట్స్ ఫెడరేషన్ మండిపడింది. కాంగ్రెస్ పార్టీ వైఖరికి నిరసనగా.. ఉస్మానియా యూనివర్సిటీలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను ఎంఎస్ఎఫ్ విద్యార్థి నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి, మల్లికార్జున్ ఖర్గేకు వ్యతిరేకంగా విద్యార్థి నాయకులు నినాదాలు చేశారు.

# రాజ్యసభ సభ్యురాలిగా సోనియా ప్రమాణం

### అభినందించిన ఖర్గే, నేతలు

**న్యూఢిల్లీ,అక్షిత ప్రతినిధి :**

రాజ్యసభ సభ్యురాలిగా సోనియా గాంధీ ప్రమాణం చేశారు. ఉపరాష్ట్రపతి జగదీప్ దన్‌కడ ప్రమాణం చేయించారు. ఇన్నాళ్లు ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్న కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ ఈ సారి లోక్‌సభ ఎన్నికల పోటీ నుంచి తప్పుకున్నారు. వయసు రీత్యా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆ తరవాత ఆమెని కాంగ్రెస్ పార్టీ రాజస్థాన్ నుంచి రాజ్యసభకు ఎంపిక చేసింది. 77 ఏళ్ల వయసులో లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడం కష్టమని భావించిన ఆమె ఈ నిర్ణయం తీసుకున్నారు. యూపీలోని రాయ్‌బరేలీ నుంచి లోక్‌సభ ఎంపీగా ఐదుసార్లు ప్రాతినిధ్యం వహించారు. కాంగ్రెస్‌కి ఈ నియోజకవర్గం కంచుకోటలాంటిది. అయితే...ఈ సారి ఇక్కడ ఎవరిని బరిలోకి దింపాలన్న తర్జనభర్జన కొనసాగుతోంది. కాంగ్రెస్‌కి సొంతమైన ఈ నియోజకవర్గంలో ఎలాగైనా గెలిచి తీరాలన్న పట్టుదలతో ఉంది బీజేపీ. లోక్‌సభ ఎన్నికల్లో యూపీలో కాంగ్రెస్‌కి వచ్చిన ఒకే ఒక సీటు రాయ్‌బరేలి మాత్రమే. ఇప్పుడు అది కూడా దక్కకుండా పోతుందేమోనన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సోనియా ప్రమాణ స్వీకారంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టారు. ఆమె కొత్త ప్రయాణం సాఫీగా సాగిపోవాలని కోరుకుంటున్నట్టు వెల్లడించారు. పార్టీ పార్లమెంటరీ వ్యవహారాల గురించి ఆమె విలువైన సలహాలు ఇస్తారని విశ్వసిస్తున్నట్టు తెలిపారు. లోక్‌సభ సభ్యురాలిగా దాదాపు 25 ఏళ్ల పాటు సేవలందించినట్టు గుర్తు చేశారు.

# స్టీఫెన్ రవీంద్రపై డిఎస్పీ ఫిర్యాదు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

సైబరాబాద్ మాజీ సీపీ, ప్రస్తుత హోంగార్డ్స్ ఐజీ స్టీఫెన్ రవీంద్రపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కమాండ్ కంట్రోల్ డీఎస్పీ గంగాధర్ ఫిర్యాదు చేశారు. తాను నార్సింగి సీఐగా ఉన్నప్పుడు భూ వివాదంలో జోక్యం చేసుకున్నానని ఆరోపిస్తూ రవీంద్ర సస్పెండ్ చేశారని పేర్కొన్నారు. భూ కబ్జాదారులతో చేయి కలిపి, ఎలాంటి విచారణ చేయకుండానే తనను సస్పెండ్ చేశారన్నారు. దీనివల్ల పదోన్నతి అవకాశం కోల్పోయానని ఆవేదన వ్యక్తం చేశారు. పదోన్నతి అవకాశం పరిశీలించాలని హైకోర్టు ఆదేశించినప్పటికీ.. న్యాయస్థానం ఉత్తర్వులను స్టీఫెన్ రవీంద్ర లెక్క చేయలేదని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. పలువురు కిందిస్థాయి అధికారులను ఆయన ఇబ్బంది పెట్టారంటూ.. ఫిర్యాదు కాపీని సీఎస్ శాంతి కుమారి, డీజీపీ రవి గుప్తా, హోంశాఖ, డీవోపీటీకి పంపించారు.

# కోతులు పడ్డ ట్యాంకుల పరిశీలన

### ప్రజలకు వైద్య చికిత్స అందించాలన్న ఎమ్మెల్యే

**నల్లగొండ, అక్షిత ప్రతినిధి :**

మున్సిపాలిటీ శాఖలో నిర్లక్ష్యం అలుముకుంది. ప్రజలకు తాగునీటినందించే వాటర్ ట్యాంకు లను నిత్యం తనిఖీ చేసే సమయం కూడా అధికారులకు లేదని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిమండిపడ్డారు. సోమవారం నాగార్జునసాగర్‌లో కోతులు పడి చనిపోయిన వాటర్ ట్యాంక్‌ను ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రవీంద్ర కుమార్, నోముల భగత్‌తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాటర్ ట్యాంకులో పడి కోతులు చనిపోయిన నీళ్లు తాగి ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం వెంటనే వారికి వైద్య పరీక్షలు చేయించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులు పాలన గాలికి వదిలేసి ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని విమర్శించారు. తెలగాణలో దోచుకుని ఢిల్లీకి ముడుపులు పంపేందుకే రేవంత్ రెడ్డి సర్కార్ బిజీగా ఉందని ఆరోపించారు. ఇప్పటికి గ్రామాల్లో తాగునీరు లేక ప్రజలు అల్లాడుతున్నారు. సాగునీటికి నీళ్లు అందించమంటే కూడా ప్రభుత్వానికి చేతకాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ బయటకి రాగానే ప్రాజెక్టుల నుంచి నీళ్లను వదిలారని గుర్తు చేశారు. ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో తాగు నీటిని అందించేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# పాఠశాలల్లో కనీస మౌళిక వసతులు కల్పించండి: హన్మకొండ ట్రైనీ కలెక్టర్ శ్రద్ధ శుక్లా

**వరంగల్, అక్షిత బ్యూరో:**

ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌళిక వసతుల కల్పనకు కృషి చేయాలని హన్మకొండ ట్రైనీ కలెక్టర్ శ్రద్ధ శుక్లా అభిప్రాయపడ్డారు. గురువారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో హన్మకొండ జిల్లా పరిధి కి చెందిన అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ చైర్ పర్సన్ లతో ఏర్పాటు చేసిన సమావేశానికి ట్రైనీ కలెక్టర్ హాజరై సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా డిప్యూటీ కమిషనర్ రవీందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశం లో ట్రైనీ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఆహ్లాదకర వాతావరణం కల్పించేలా సౌకర్యాల కల్పన కు చైర్ పర్సన్స్ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని,ప్రాధాన్యత క్రమం



లో పాఠశాలల్లో సమస్యల పరిష్కారం జరగాలని, మే మాసాంతానికి టాయిలెట్ లు,త్రాగు నీరు,ఎలక్ట్రికల్ వంటి సౌకర్యాలు పూర్తి చేయాలని, ఉచితం గా ఏకరూప దుస్తుల అందజేత కోసం విద్యార్థుల కొలతలు తీసుకొని సిద్ధం గా ఉండేలా చూడాలని,పాఠశాలలు పరిశుభ్రం గా ఉండేలా చూడాలని,అవసరం మేరకు సోలార్ ప్యానల్స్ ఏర్పాటు అవకాశాలు పరిశీలించాలని, బాలికలకు మరుగుదొడ్ల ఏర్పాటు,తరగతి గదులలో ప్రాథమిక సౌకర్యాల కల్పన ప్రధాన అంశాలుగా భావించి ఏర్పాట్లు చేయాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా బి సి వెల్ఫేర్ అధికారి రాంరెడ్డి ఈ ఈ రాజయ్య డి ఎం సి రజిత రాణి సెక్టార్ అధికారి రాధ ఎం ఈ ఓ రామ్ కిషన్ రాజు టి ఎం సి రమేష్ డి ఈ లు శివానంద్ ఆజ్మీరా శ్రీకాంత్ ఏ ఈ లు సి ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# పలు శుభకార్యాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నరేందర్



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ లోని రామయ్య ఫంక్షన్ హాల్ లో జరిగిన ఇట్యాల రాజు పటేల్ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి అనంతరం ఎస్ఆర్ఆర్ తోటలోని బొడ్రాయి ప్రతిష్టపన వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ బీఆర్ఎస్ శ్రేణులు.

# 9న ఆర్ సీఎం నూతన బిషప్ సగిలి ప్రకాష్ బాధ్యతల స్వీకరణ

## వేడుకకు హాజరుకానున్న వివిధ రాష్ట్రాల పీఠాధిపతులు



**ఖమ్మం, అక్షిత ప్రతినిధి :**

ఆర్ సియం ఖమ్మం పీఠం నూతన బిషప్ గా సగిలి ప్రకాష్ బాధ్యతల స్వీకరణ మహోత్సవం ఈ నెల 9వ తేదీన జరుగుతుంది. జగద్గురువు పోప్ ఫ్రాన్సిస్ చే నియమితులైన ప్రకాష్ బాధ్యతల స్వీకరణ వేడుక ఖమ్మం కరుణగిరి కేథడ్రల్ చర్చ్ ప్రాంగణంలో జరగనుండగా ఈ వేడుకలకు వివిధ రాష్ట్రాల పీఠాధిపతులు అతిథులుగా హాజరుకానున్నారు. హైదరాబాద్ ఆర్చ్ బిషప్ ఆంథోనీ, కడప బిషప్ డాక్టర్ గాలి బాలి, ఖమ్మం ప్రస్తుత ఇంచార్జీ బిషప్ డాక్టర్ ఉడుముల బాల అతిథులుగా హాజరై ఈ వేడుకను నిర్వహిస్తారు. వరంగల్ పీఠంలో మత గురువుగా పలు సంవత్సరాలు ఆధ్యాత్మిక సేవలు అందించిన సగిలి ప్రకాష్ ప్రస్తుతం తిరుపతి పీఠంలో మత గురువుగా బాధ్యతలు నిర్వహిస్తూ జగద్గురువు పోప్ ఫ్రాన్సిస్ ఆదేశాలతో ఖమ్మం పీఠాధిపతిగా నియమితులయ్యారు. మహానందిపల్లి గ్రామానికి చెందిన ప్రకాష్ పదవ తరగతి వరకు సెయింట్ జోసెఫ్ బోర్డింగ్ హైస్కూల్లో విద్యాభ్యాసం పూర్తి చేసి అనంతరం పూనమల్లి సెమినరీ లో ఫిలాసఫి థియలాజికల్ కళాశాలలో మత గురువుగా శిక్షణ పొంది 1984లో మత గురువుగా బాధ్యతలు చేపట్టారు. డాన్ బాస్కో జీవిత చరిత్రకు ప్రభావితులైన ప్రకాష్ యువత, విద్యా, వైద్యం అంశాలలో సంపూర్ణ సేవలు అందించారు. అంచెలంచెలుగా నిర్వహించిన సేవలకు గాను నేషనల్ యూత్ డైరెక్టర్ గా బాధ్యతలు చేపట్టి జాతీయస్థాయిలో యువ చైతన్యం కోసం అలుపెరగని సేవలందించారు. ప్రతిష్టాత్మక బెంగళూరు సెయింట్ జాన్ మెడికల్ కాలేజ్ మెడికల్ బోర్డు డైరెక్టర్గా నిర్వహించిన సేవలు ప్రశంసలందుకున్నాం ఖ. చార్లెస్ ద ఫుక్కో జీసస్ కారెదాస్ పీస్ ఫెడరినిటీకి ఆసియాఖండ కమిటీ కౌన్సిలర్ గా అంకితభావంతో సమర్థవంతంగా పనిచేసి అంతర్జాతీయ ఖ్యాతి పొందారు. ఈ మూడు సంస్థలలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో రాణించిన సగిలి ప్రకాష్ తొలి తెలుగు వ్యక్తి కావడం విశేషం. జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో తెలుగు వారి ఖ్యాతిని ఇనుమడింప చేసిన సగిలి ప్రకాష్ బాధ్యతల స్వీకరణ వేడుక ఈ నెల 9న తెలుగు సంవత్సరాది పర్వదినం రోజునే నిర్వహిస్తుండడం ప్రత్యేకతను సంతరించుకుంది. ఈ వేడుక జరిగే ఖమ్మం కరుణగిరిలోని డివైన్ మెర్సీ కేథడ్రల్ క్యాంపస్ ను శోభాయమానంగా ముస్తాబు చేస్తున్నారు.

# నూతన జంట ను ఆశీర్వధించిన కాంగ్రెస్ నేత బోయిన వేణు

ఖమ్మం/ అక్షిత బ్యూరో :

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం గువ్వలగూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పాలడుగు అప్పారావు కుమారుని వివాహానికి హాజరై నూతన జంట ను ఆశీర్వధించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు బోయిన వేణు ఎస్సీ సెల్ పాలేరు డివిజన్ మాజీ అధ్యక్షులు సూరేపల్లి రవి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మార్తి కోటి మండల యువజన కాంగ్రెస్ నాయకులు యాతాకుల శ్రీనాధ్ వంగూరి బాలాజీ నాచేపల్లి గ్రామ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు చిలకల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



# నూతనంగా నిర్మించిన స్లాబ్ పనులను అసోసియేషన్ సభ్యులు కోరిక మేరకు పరిశీలించిన ఎల్బీనగర్ శాసనసభ్యులు సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్ ,అక్షిత ప్రతినిధి.**

హయత్ నగర్ డివిజన్ పరిధిలోని శారద నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల కోరిక మేరకు గురువారం ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి విచ్చేయడం జరిగింది. దానిలో భాగంగా శారద నగర్ కమ్యూనిటీ హాల్ పైభాగంలో వెల్ఫేర్ అసోసియేషన్ వారి కోసం నూతనంగా నిర్మించిన అదనపు స్లాబ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ దాదాపు 98 లక్షల రూపాయల వ్యయంతో అదనపు అంతస్తు నిర్మించడం జరిగింది అని తెలిపారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ కోసం క్రింద అంతస్థులో అదనపు వసతులు కల్పించాలని కోరారు. అలాగే గ్రంథాలయం కూడా ఎర్పాటు చేయాలని కోరారు. అలాగే శారద నగర్ కాలనీ ఫేస్.2 నందు పార్క్ ఎత్తు తగ్గడం వల్ల అందులో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడడం జరుగుతుంది అని కావున పార్క్ ఎత్తు పెంచి గ్రిల్స్ ఎర్పాటు చేయాలని కోరారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ తప్పకుండా మీరు అడిగిన పనులు ఎన్నికల అనంతరం చేయించడం జరుగుతుంది అని తెలిపారు. కాలనీ వాసుల ప్రయోజనల కోసం పనులు చేయడం జరుగుతుందని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో హయత్ నగర్ డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు చెన్నగొని శ్రీధర్ గౌడ్, సీనియర్ నాయకులు భాస్కర్ సాగర్ ,కాలనీ వాసులు నర్సింహ రావు, సుబ్బారెడ్డి, సుధాకర్, ఇందిరా,అరుణ, శ్రీనివాస రావు, రాఖీ గౌడ్, సీనియర్ సిటిజన్స్ తరపున హనుమంత రావు, జగన్నాథ రావు, నాయకులు ఇంద్రకరణ్ రెడ్డి, చుక్కల్, మధు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల వేళ అప్రమత్తతో విధులు నిర్వహించాలి

## వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా






**వరంగల్, అక్షిత బ్యూరో:**

ఎన్నికలు సమీపిస్తున్న వేళ సిబ్బంది అప్రమత్తతో విధులు నిర్వహించాల్సి వుంటుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ స్టేషన్లల్లో విధులు నిర్వహిస్తున్న బ్లూకోల్ట్ సిబ్బందితో పాటు సెక్టార్ విభాగం ఎస్.ఐలతో వరంగల్ పోలీస్ కమిషనర్ గురువారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా బ్లూకోల్ట్స్ సిబ్బంది నిర్వహించిన విధులపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా పరిశీలించడంతో పాటు వారికి అప్పగించిన విధులు నిర్వహిస్తున్న తీరుతెన్నులపై పోలీస్ కమిషనర్ ఆరా తీసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఫిర్యాదురావడంతో క్షణాల్లో స్పందించాల్సిన బాధ్యత బ్లూకోల్ట్స్ సిబ్బందిపై వుందని. వచ్చిన ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో నీజాయితో దర్యాప్తు చేసిన స్టేషన్ అధికారికి పూర్తి నివేదిక అందజేయడం ద్వారా బాధితులకు తగు న్యాయం కలుగుతుందని. తద్వారా ప్రజలకు పోలీసులపై గౌరవం పెరుగుతుందని. బ్లూకోల్ట్స్ సిబ్బంది తమ పరిధిలో ముందస్తు సమాచారాన్ని సేకరించాల్సి వుంటుందని. ఇలాంటి ముందస్తు సమాచారం అధికారులకు చేరవేయడం ద్వారా నేరాల నియంత్రణతో పాటు శాంతి భద్రతలను పరిరక్షించుకోవచ్చని. ముఖ్యంగా త్వరలో జరగబోయే ఎన్నికలను దృష్టిలో వుంచుకోని నిబద్ధతతో విధులు నిర్వహించాల్సి వుంటుందని, సిబ్బంది పనితీరుపై అధికారుల దృష్టి వుంటుందని తెలియజేసారు. ఈ సమావేశంలో పరిపాలన అదనపు డిసిపి రవి, ఏసిపిలు జితేందర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, ఇన్స్‌స్పెక్టర్ సంతోష్, శ్రీనివాస్ రెడ్డి ఇతర పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.

# ప్రజాస్వామ్యానికి ఆయువు పట్టు ఓటు





**వరంగల్, అక్షిత బ్యూరో:**

లోక్ సభ ఎన్నికల నేపథ్యం లో ప్రజల్లో ఓటు హక్కు వినియోగం ప్రాముఖ్యత పై స్వీప్ -2024 (సిస్టమాటిక్ ఓటర్ ఎడ్యుకేషన్ ఎలక్ట్రల్ పార్టిసిపేషన్) అవగాహన కార్యక్రమం గురువారం బల్దియా ప్రధాన కార్యాలయం కౌన్సిల్ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్భం గా అమ్మ ఆదర్శ పాఠశాలల చైర్ పర్సన్ లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమం లో బల్దియా కు చెందిన ఉన్నతాధికారులు పాల్గొని ఓటు వేయడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ గోడిశాల రవీందర్ మాట్లాడుతూ ఓటు మన భవితవ్యాన్ని నిర్ణయిస్తుందని, ప్రజాస్వామ్యానికి ఆయువు పట్టు ఓటేనని, ఓటు వినియోగాన్ని సామాజిక బాధ్యతగా భావించి ఓటు వేయాలని సమర్థవంతమైన నాయకులను ఎన్నుకొవడం ద్వారా మాత్రమే అభివృద్ధి జరుగుతుందని,క్షేత్ర స్థాయి లో అమ్మ ఆదర్శ పాఠశాలల చైర్ పర్సన్ లు ప్రజలను చైతన్య పరిచి ఓటు హక్కు ప్రయోజనాలను వివరించి పోలింగ్ శాతం పెంచడానికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భం గా ఓటు హక్కు వినియోగం పై ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ రాజయ్య డి ఎం సి రజిత రాణి టి ఎం సి రమేష్ డి ఈ లు శివానంద్ ఏ ఈ లు హరికుమార్ విజయ లక్ష్మి శ్రీకాంత్ మేనక వెంకటేశ్వర్లు రామన్న తో పాటు సి ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# భూక్యా కొట్యా నాయక్‌కి నివాళులు అర్పించిన మండల కాంగ్రెస్ నాయకులు



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

నేలకొండపల్లి మండలం మంగాపురం తండా గ్రామం నేలకొండపల్లి మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు భూక్యా చిన్నా నాయక్ తండ్రిగారైన భూక్యా కొట్యా నాయక్ అనారోగ్యం తో మృతి చెందగా పార్థివదేహానికి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కన్వీనర్ బచ్చాలకూరి నాగరాజు యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జీరిపోతుల అంజనీ భూక్యా సిత్య నాయక్ భూక్యా గొబ్రియా నాయక్ యువజన కాంగ్రెస్ నాయకులు బానోత్ నరేష్ పగడికత్తుల సుదర్శన్ గట్టిగొండ్ల విజయ్ దనవతు సంతోష్ భూక్యా బాలాజీ దీరావతు ఉపేందర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎక్స్ప్రెస్ కార్ వాష్,షైన్అప్ స్క్వాడ్ కార్ డిటైలింగ్ స్టూడియోను ప్రారంభించిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ గోపనపల్లి తండా లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎక్స్ప్రెస్ కార్ వాష్,షైన్అప్ స్క్వాడ్ కార్ డిటైలింగ్ స్టూడియో ను ఈ రోజు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ ఎక్స్ప్రెస్ కార్ వాష్,షైన్అప్ స్క్వాడ్ కార్ డిటైలింగ్ స్టూడియో ను ఏర్పాటు చేయడంతో స్థానికులకు అందుబాటులోకి రావడం జరిగిందన్నారు. మార్కెట్ లో



ఉన్న పోటీని తట్టుకుని మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. కస్టమర్లకు నాణ్యమైన సేవలు అందించి, వారి మన్ననలు పొందాలని నిర్వాహకులకు ఆయన సూచించారు. సొంతంగా వ్యాపారం చేయడం కాకుండా పదిమందికి ఉపాధి కల్పించడం మంచి పరిణామం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నియామకాలు చేపట్టకపోవడంతో, యువత స్వయం ఉపాధి పొందే మార్గం వైపు రావడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు తిరుపతి, స్థానిక నేతలు సుబ్బా రావు, నర్సింగ్ నాయక్, శేఖర్ ,మన్నే రమేష్, ప్రకాష్, రంగస్వామి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ కాలువ నీటితో చెరువులు నింపాలి

## సిపిఎం మండల కార్యదర్శి పాదూరి శశిధర్ రెడ్డి

**వేములపల్లి, అక్షిత ప్రతినిధి:**

నాగార్జునసాగర్ ఎడమ కాలువ నీటితో ఆయకట్టు కింద ఉన్నటువంటి చెరువులు, కుంటలు నింపాలని సిపిఎం మండల కార్యదర్శి పాదూరి శశిధర్ రెడ్డి కోరారు. గురువారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో అయన మాట్లాడుతూ ఈ సంవత్సరంతీవ్రమైనవర్షాభావపరిస్థితితో మండలంలో భూగర్భ జలాల నీటిమట్టలు పూర్తిగా తగ్గిపోయి పంటలు ఎండిపోయయని ప్రస్తుత వేసవిలో ప్రజలకు తాగునీటి కి తీవ్ర ఇబ్బందికర పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రస్తుతం నాగార్జునసాగర్ ఎడమ కాలువకు విడుదల చేసిన నీటిని ఇంకొక వారం రోజులు పాటు పొడిగించి ఆయకట్టు పరిధిలో ఉన్న చెరువులను కుంటలను నింపి ప్రజల త్రాగునీటి ఇబ్బందులను తీర్చాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో వైస్, ఎంపీపీ పాదురి గోవర్ధన, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు పుట్ట సంపత్, సిపిఎం నాయకులు బొంగర్ల వెంకటయ్య , అనిరెడ్డి శ్రీనివాసరెడ్డి ,రేఖ వెంకన్న, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com People's voice అక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY

## సంపాదకీయం...

# అవినీతిపై చర్యలకు ఉపక్రమించాలి

విపక్ష బిఆర్ఎస్ తాను చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు నానా తంటాలు పడుతోంది. గతంలో చేసిన తప్పులు ఒక్కొక్కటిగా బయటపడడంతో ఎదురుదాడి మంత్రం ప్రయోగిస్తోంది. తామంతా సుద్దపూసలం అన్నట్లుగా కెసిఆర్, కెటిఆర్, హరీష్ రావులు పాడిందే పాటగా పాడుతున్నారు. ఓ వైపు దర్యాప్తు సంస్థలు ఒక్కో అవినీతి పుట్టను తవ్వి పెడుతున్నారు. ఫోన్ ట్యాపింగ్, ప్రాజెక్ట్‌ల కుంభకోణాలు,అ వినీతి, ధరణి ఇలా ఒక్కటేమిటి అనేక రకాలుగా అవినీతి చెదను గుర్తించారు. పదేళ్లలో వందేళ్ల విధ్వంసం జరిగిందని సిఎం రేవంత్ కూడా పత్రికా ముఖంగా ప్రకటిస్తున్నారు. అయినా సిగ్గూఎగ్గూ లేకుండా ఎదురుదాడే మంత్రం అన్నట్లుగా బిఆర్ఎస్ నేతల వ్యవహారం ఉంది. నిజానికి ఇంతటి విధ్వంసం



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా జరగలేదు.

గతంలో కరెంట్, మంచినీళ్లు, సాగునీటి ఆందోళనలను పత్రికల్లో రాకుండా, సోషల్ మీడియాలో రాకుండా మేనేజ్ చేసిన ఘనులు వీరు. ఏదైనా వార్త వస్తే విలేకర్లపై కేసులు పెట్టారు. తెలంగాణ రెండో ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు నిర్వహిస్తున్న వేళ సిఎం పదవి కత్తిమీద సాము లాంటిదే. ఈ క్రమంలో అందరినీ కలుపుకుని అవినీతికి పాల్పడ్డ చెదపురుగులను ఏరిపారేయాల్సిందే. అలాగే రాజకీయంగా వారిని ఎండగట్టాల్సిందే. ప్రజలు నేరుగా బాధితులు కనుక ..ఈ విషయంలో ప్రజా మద్దతు రేవంత్‌కు దక్కుతుంది. ఇప్పటికీ విపక్ష బిఆర్ఎస్ చేస్తున్న గోలను ప్రజలు పెద్దగా పట్టించుకోవడం లేదు. ఇప్పుడున్న పరిస్థితుల్లో అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో సమతుల్యతను పాటిస్తూ..కెసిఆర్ అవినీతి పాలనను ఎండగడుతూనే ముందుకు సాగాలి. ప్రజాప్రభుత్వమన్న పేరు వచ్చేందుకు కృషి చేయాలి. అలాగే రేవంత్ కూడా త్రివిక్రముడిగా ముందుకు సాగాలి. ఇటు అంతర్గత శత్రువులను, అటు బాహ్య శత్రువులను ఎదుర్కోవాలి. ప్రధానంగా బిఆర్ఎస్, బిజెపిలను కూడా ఎదుర్కొనేలా శక్తి సమకూర్చుకోవాల్సి ఉంటుంది. ఈ ఎన్ఇనకలు ఇందుకు అతిపెద్ద పరీక్ష పెట్టబోతు న్నాయి. ఎందుకంటే బిఆర్ఎస్, బిజెపి లోపాయకారి ఒప్పందం చేసుకున్నాయని స్వయంగా సిఎం ఆరోపిస్తున్న నేపథ్యంలో అందుకు అనుగుణం గా ముందుకు సాగాల్సి ఉంటుంది. ఇంటాబయట విమర్శలను ఎదుర్కొంటూ ముందుకు సాగాలి. కఠినంగా వ్యవహరించడం కూడా అలవర్చు కోవాలి. నిర్ణయాలు తీసుకోవడంలో నిక్కచ్చిగా వ్యవహరించాలి. ఎన్నికల హామీలను అమలు చేసేలా వ్యూహాలను అమలు చేసుకోవాలి. అటు బిజెపిని, ఇటు బిఆర్ఎస్‌ను ఢీకొనే ధైర్యసాహసాలు ప్రదర్శించారు. ప్రధానంగా కెసిఆర్‌ను ధైర్యంగా విమర్శిస్తూ.. అవినీతి కేసులను బట్టబయలు చేస్తూ ముందుకు సాగడం ఆషామాషీ వ్యవహారం కాదు. ఈ క్రమంలో కాంగ్రెస్ నేతలు ఈ విషయం గుర్తించి మసలుకోవాలి. ఎందుకంటే కాంగ్రెస్ ఓ జాతీయ పార్టీ. జాతీయ పార్టీలో పెత్తనం రకరకాలుగా ఉంటుంది. కాంగ్రెస్‌లో స్వేచ్ఛగా బాధ్యతలు నిర్వహించే అవకాశం రానీయరు. అయినా కెసిఆర్‌ను, బిఆర్ఎస్‌ను ఢీకొని గట్టిగా ఎదురొడ్డి నిలిచేలా పార్లమెంట్ ఎన్నికల ఫలితాల్లో సత్తా చాటితే రేవంత్ మరింత బలోపేతం అవుతారు. సీనియర్లు కావచ్చు..జూనియర్లు కావచ్చు...పార్టీ, ప్రభుత్వ ప్రతిష్ట పెరేందుకు అవససరమైన మేరకు మాత్రమే నడుచుకుంటే తప్ప మున్ముందు కాంగ్రెస్ మరిన్ని విజయాలు సాధించలేదు. సహజంగానే బీఆర్ఎస్ పాలనకు.. కాంగ్రెస్ పార్టీ పాలనకు తేడా ఉంటంది. బీఆర్ఎస్ ప్రాంతీయ పార్టీ కావడం వల్ల అక్కడ పార్టీ చీఫ్ కేసీఆర్ చెప్పిందే వేదం.. చేసిందే చట్టం. ఆయన ఎవరి మాటా వినాల్సిన పని లేకుండా నిరంకుశంగా పదేళ్లు పాలించారు. పదేళ్లలో ఏం చేశారో ఇప్పుడు చూస్తున్నాం. కరువు వచ్చిందంటే కాంగ్రెస్ తెచ్చిందని బుర్రలేని మాటలు మాట్లాడుతున్నారు. ఇది రైతులు కూడా అర్థం చేసుకోగలరు. కేసీఆర్‌కు హైకమాండ్ అంటూ ఎవరూ లేరు. ఆయనే హైకమాండ్. అందుకే తన మాటే శాసనం అన్న రీతిలో సాగారు. అనేక అవకతవకలను వెలికితీస్తున్న క్రమంలో ఇక్కడే సిఎంగా రేవంత్ కొంత కఠినంగానే ఉండాలి. ప్రజలకు ఇచ్చిన హామీలు, చేయాల్సిన పనులు లక్ష్యంగానే ముందుకు సాగాలి. వ్యక్తిగత వ్యవహారాలకు ప్రాధాన్యం ఇవ్వరాదు. పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించాలంటే వేగంగా దూసుకు పోవాలి. ప్రజల్లో పాలనపట్ల నమ్మకం కలిగించాలి. మంత్రులు కావచ్చు.. లేదా ఎమ్మెల్యేలు కావచ్చు ప్రజాభీష్టం మేరకు నడుచుకోవాలి. ఈ క్రమంలో బిఆర్ఎస్ అవినీతిని ఎండగడుతూనే ప్రజల సంక్షేమం కోరి ముందుకు సాగాలి. పనుల్లో వేగం పెంచాలి. ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేస్తూనే ఇవ్వని అనేకానేక పనులకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిష్కరించే ప్రయత్నాలు చేయాలి. సాగు,తాగునీటి రంగాలను చక్కదిద్దే ప్రయత్నాలను ముమ్మరం చేయాలి. ఎన్నికలయ్యాక వేగంగా ప్రజల్లో సమస్యలపై పరిష్కారానికి చర్యలకు పూనుకోవాలి. వచ్చే వర్షాకాలం నాటికి నీటి నిల్వలు పెంచడం, సాగునీటి రంగాన్ని ఆధునీక రించడం వంటి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. కెసిఆర్ అండ్ కో చేస్తున్న ఆరోపణలను గట్టిగా తిప్పి కొడుతూనే..వారి అవినీతిపై వేగంగా చర్యలకు ఉపక్రమించాలి. కేవలం ఆరోపణలతో కాలక్షేపం చేస్తే ప్రజలు కూడా నమ్మరు. చేసిన ఆరోపనలను నిరూపించగలగాలి.

## సామ్‌సంగ్ నుంచి ఎఐ గృహోపకరణాలు



**ముంబయి :**

సామ్‌సంగ్ ఇండియా కొత్తగా ఎఐ ఆధారిత బెస్పోక్ గృహోపకరణాలను ఆవిష్కరించినట్లు ప్రకటించింది. ఇవి ప్రీమియం ఉపకరణాల విభాగంలో వినియోగదారుల అంచనాలను చేరనున్నాయని ఆ సంస్థ పేర్కొంది. బుధవారం ముంబయిలో వీటినిసామ్‌సంగ్ సౌత్ వెస్ట్ ఏసియా సిఇఒ జెబి పార్క్ విడుదల చేశారు. వైఫై, అంతర్గత కెమెరాలు, అధునాతన ఎఐ చిప్‌లను అమర్చినట్లు జెబి పార్క్ పేర్కొన్నారు. వీటిలో వాషింగ్ మిషన్లు, రిఫ్రిజిరేటర్లు, ఎసిలు, ఓవెన్ తదితర ఉత్పత్తులున్నాయి. ఇందులోని ఎనర్జీ మోడ్‌తో రిఫ్రిజిరేటర్లు 10 శాతం, ఎసిలు 20 శాతం, వాసింగ్ మిషన్లు 70 శాతం వరకు ఇంధనాన్ని ఆదా చేస్తాయన్నారు.

## లుబ్రిజోల్ ఇండియా సిఎండిగా నితిన్ మెంగిని

**న్యూఢిల్లీ :**

బెర్క్‌షైర్ హాత్‌వేకి చెందిన లూబ్రిజోల్ అడిటివ్స్ ఐఎంఇఎ వైస్ ప్రెసిడెంట్‌గా నితిన్ మెంగిని నియమించినట్లు ఆ సంస్థ తెలిపింది. అదే విధంగా లూబ్రిజోల్ ఇండియా సిఎండిగా కూడా ఆయన బాధ్యతలను స్వీకరించనున్నారని పేర్కొంది. ఆసియా పసిఫిక్, ఇండియా, మిడిల్ ఈస్ట్, ఆఫ్రికాతో సహా పలు ప్రాంతాల్లో గ్యాస్, ఆయిల్స్ పరిశ్రమలోని బృందాలకు 20 ఏళ్ల పైగా నేతృత్వం వహించిన అనుభవం ఆయనకు ఉందని ఆ సంస్థ తెలిపింది.



# పరోక్ష పన్ను వసూళ్లలో రికార్డ్

### అంచనాలు మించి రాబడి

### ఏడాదిలో రూ.14.84 లక్షల కోట్లుగా నమోదు




**న్యూఢిల్లీ :**

దేశంలో మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న అధిక పన్ను విధానాలు ప్రజల పొదుపును దెబ్బతీస్తుండగా.. సర్కార్ ఖజానా మాత్రం నిండిపోతోంది. ప్రభుత్వ అంచనాలకు మించి రికార్డ్ స్థాయిలో పరోక్ష పన్నులు వసూళ్లు కావడమే ఇందుకు నిదర్శనం. గడిచిన ఆర్థిక సంవత్సరం (2023-24)లో దేశంలో 14.84 లక్షల కోట్ల పరోక్ష పన్ను వసూళ్లు జరిగాయని సిబిఐసి ఛైర్మన్ సంజరు కుమార్ వెల్లడించారు. ఈ విజయం వృత్తి నైపుణ్యాన్ని ప్రతిబింబించడమే కాకుండా సిబిఐసి బృందం కృషి, పట్టుదల ఎంతో ఉందన్నారు. సిబ్బంది నిర్విరామ కృషిని గుర్తిస్తున్నామని.. వారికి అభినందనలని అన్నారు. 2023-24లో జిఎస్‌టి వసూళ్లు రూ.20.18 లక్షల కోట్లకు చేరి.. నూతన మైలురాయిని నమోదు చేశాయన్నారు. ఇంతక్రితం ఏడాదితో పోల్చితే 11.7 శాతం వృద్ధి చోటు చేసుకుందని సంజరు కుమార్ తెలిపారు. జిఎస్‌టి రివైజ్డ్ అంచనాల ప్రకారం.. పరిహారం సెస్ సహా సెంట్రల్ జిఎస్‌టి రూ.9.57 లక్షల కోట్లు కాగా, ఎక్సైస్ సుంకం రూ.3.08 లక్షల కోట్లు, కస్టమ్స్ రూ.2.19 లక్షల కోట్లు చొప్పున రాబడి నమోదయ్యిందన్నారు.ప్రస్తుత ఏడాది ఫిబ్రవరిలో సమర్పించిన మధ్యంతర బడ్జెట్‌లో రూ.19.45 లక్షల కోట్ల పరోక్ష పన్ను వసూళ్లు జరగొచ్చని అంచనా వేశారు. ఆ లక్ష్యాన్ని మించి వసూళ్లు జరిగాయి. 2023 ఏప్రిల్‌లో జిఎస్‌టి వసూళ్లు ఏకంగా రూ.1.87 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. 202324లో స్థూల పన్ను వసూళ్లు రూ.34.37 లక్షల కోట్లుగా ఉండొచ్చని కేంద్రం అంచనా వేసింది. దేశీయ వినిమయం, ప్రభుత్వ పెట్టుబడుల వ్యయం పెరగడంతో ఆర్థిక వ్యవస్థకు మద్దతు లభిస్తుందని కేంద్ర వర్గాలు పేర్కొన్నాయి.

# 2030 నాటికి 34 శాతం ఇవి కార్లే..

### ప్రపంచ దేశాలతో పోల్చితే వెనుకబాటు

### గోల్డ్‌మాన్ సాచే అంచనా

### గ్లోబల్ మార్కెట్‌లో 7% వాటా

**న్యూఢిల్లీ :**

ప్రపంచ విద్యుత్ వాహన రంగంలో భారత్ కీలక మార్కెట్‌కు చేరుకోనుందని గోల్డ్‌మాన్ సాచే అంచనా వేసింది. 2040 నాటికి గ్లోబల్ ప్యాసింజర్ వెహికల్ (పివి) మార్కెట్‌లో 7 శాతం వాటాను పొందొచ్చని పేర్కొంది. భారత్ ప్రస్తుతం ఒక్క శాతం మార్కెట్ వాటాను మాత్రమే కలిగి ఉంది. 2024 అంచనాల ప్రకారం.. ఎలక్ట్రిక్ ప్యాసింజర్ కార్ల అమ్మకాలు 2023 నాటికి దాదాపు లక్ష కంటే ఎక్కువ లేదా తక్కువ స్థాయిలోనే ఉంటాయని గోల్డ్‌మాన్ సాచే అంచనా వేసింది. 2030 నాటికి 13 లక్షల యూనిట్ల మార్క్‌ను, 2040 నాటికి 55 లక్షల యూనిట్లకు చేరుకోవచ్చని అంచనా వేసింది. ఇతర దేశాలతో పోలిస్తే ఇవి వాహనాల మార్కెట్ విస్తరణలో భారత్ చాలా వెనుకబడి ఉంది. ప్రపంచ సగటు కంటే చాలా తక్కువగా ఉంది. భారత మొత్తం వాహన అమ్మకాల్లో 2026 నాటికి ఇవిల వాటా 7 శాతంగా, 2030లో 21 శాతం, 2040 నాటికి 57 శాతానికి చేరుకోవచ్చు. అదే అమెరికాలో 2030 నాటికి 34 శాతం, 2040 నాటికి 62 శాతం ఇవి వాహనాలు ఉండొచ్చని అంచనా. జపాన్, చైనా, ఇయు, భారత్ దేశాల్లోని ఇవి పురోగతి మిగితా ప్రపంచంపై ప్రధానంగా ఉంటుంది.విద్యుత్ వాహన రంగంలో 30 శాతం వృద్ధి రేటును సాధించాలనే నీతి అయోగ్ లక్ష్యం కంటే సవరించిన అంచనాలు భారీగా తగ్గాయి. దీంతో ఇవి పరిశ్రమను ప్రోత్సహించడానికి కేంద్రం ఇటీవల ఎలక్ట్రిక్ మొబిలిటీ ప్రమోషన్ స్కీమ్ (ఇఎంపిఎస్)ను ప్రవేశపెట్టింది. ఈ పథకం జూన్ 2024తో ముగుస్తుంది. నాలుగు నెలల పాటు అమల్లో ఉండే ఇఎంపిఎస్‌లో భాగంగా ప్రతి ద్విచక్ర వాహనానికి రూ.10,000 వరకు రాయితీని అందిస్తుంది. తేలికపాటి త్రీవీలర్‌కు రూ.25,000 (ఇ-రిక్షాలు వంటివి), భారీ త్రీ వీలర్‌కు రూ.50,000 (ఆటోలు మరియు వాణిజ్య యూనిట్లు వంటివి) రాయితీలు లభించనున్నాయి. ఇవి విభాగంలో టాటా మోటార్స్ ప్రస్తుతం టియాగో, నెక్సాన్, టిగోర్, పంచ్ వంటి మోడళ్లతో ఇవి మార్కెట్‌లో ఆధిపత్యం చెలాయిస్తోంది, తర్వాత ఎంజి మోటార్ ఇండియా, మహీంద్రా అండ్ మహీంద్రా మార్కెట్‌పై పట్టునకు ప్రయత్నిస్తున్నాయి.




www.aakshitha.com People's voice అక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY

## బిజినెస్..

# అమెజ్ ప్రచారకర్తగా కోహ్లీ



**లక్నో :**

లూమినస్ పవర్ టెక్నాలజీకి చెందిన సోలార్ ఉత్పత్తుల బ్రాండ్ అమెజ్ ప్రచారకర్తగా విరాట్ కోహ్లీని నియమించుకుంది. తమ సౌర ఆధారిత ఉత్పత్తులతో సహా ఎనర్జీ సొల్యూషన్స్‌కు విస్తృత ప్రచారం కల్పించనున్నారని ఆ సంస్థ పేర్కొంది. వచ్చే మూడేళ్లలో మూడు రెట్ల వృద్ధి సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఆ కంపెనీ సిఇఒ, ఎండి ప్రీతి బజాజ్ తెలిపారు.

# మార్కెట్లోకి టయోటా అర్బన్ క్రూయిజర్ టేసర్

**బెంగళూరు :**

ప్రీమియం కార్ల తయారీ కంపెనీ టయోటా కిర్లోస్కర్ మోటార్ (టికెఎం) బుధవారం భారత మార్కెట్లోకి తన కొత్త అర్బన్ క్రూయిజర్ టేసర్‌ను విడుదల చేసింది. టేసర్ ప్రారంభ ధర రూ.7.73 లక్షలుగా, హైఎండ్ మోడల్ ధరను రూ.13.03 లక్షలుగా నిర్ణయించింది. 1.0 లీటర్ టర్బో పెట్రోల్ ఇంజిన్, 1.2 లీటర్ పెట్రోల్ ఇంజిన్‌తో రెండు వేరియంట్లలో దీన్ని అందుబాటులోకి తెచ్చింది. సిఎన్‌జి వర్షన్‌లోనూ లభిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా తమకు భారత మార్కెట్ చాలా ముఖ్యమైందని టికెఎం డిప్యూటి మేనేజింగ్ డైరెక్టర్ తదాషి అసజుమా పేర్కొన్నారు. బుకింగ్స్ తెరిచామని.. మే నుంచి డెలివరీ చేయనున్నామన్నారు. దిగ్గజ వాహన కంపెనీలు మారుతీ, టయోటా భాగస్వామ్యంలో 6వ మోడల్ కావడం విశేషం.



# గోవిందరాజస్వామి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**తిరుపతి,అక్షిత ప్రతినిధి :**

తిరుపతి గోవిందరాజస్వామివారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనాన్నిఘనంగా నిర్వహించారు. ఈనెల 9న ఉగాది పర్వదినం సందర్భంగా నిర్వహించే ఆస్థానానికి ముందు వచ్చే ఆరో రోజు గురువారం తిరుమంజనాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. తెల్లవారుజామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాల, కొలువు, పంచాంగ శ్రవణం, అర్చన నిర్వహించారు. అనంతరం ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేసిన అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం భక్తులను ఉదయం 9.30 గంటల నుంచి దర్శనానికి అనుమతించారు.

# పవన్ కార్యకర్తలను కలుసుకోరు ముద్రగడ పద్మానాభం ఆరోపణలు

**కాకినాడ,అక్షిత ప్రతినిధి :**

:జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై వైసీపీ నేత ముద్రగడ పద్మనాభం మండిపడ్డారు. కార్యకర్తలను ఆయన దగ్గరకు కూడా రానివ్వడని చెప్పారు. పవన్‌కు కార్యకర్తలు వచ్చి షేక్‌హ్యాండ్ ఇవ్వకూడదని.. వారిని అడ్డుకునేందుకు ఒక్కొక్కరికి రూ.50వేల చొప్పున జీతాలిచ్చి బౌన్సర్లను పెట్టుకున్నారని తెలిపారు. రోజుకు మూడు షిఫ్టుల్లో ఆ బౌన్సర్లు పనిచేస్తున్నారని విమర్శించారు. ప్రజలు ముట్టుకోకూడదని.. షేక్‌హ్యాండ్ ఇవ్వకూడదనే పవన్ కల్యాణ్.. బ్లేడ్‌బ్యాచ్ వచ్చేస్తోందంటూ పవన్ నెపం వేయడం హాస్యాస్పదంగా ఉందని ఆరోపించారు. ప్రజల దగ్గరకు రాలేనప్పుడు పవన్ కళ్యాణ్‌కు రాజకీయాలు ఎందుకని ప్రశ్నించారు. తామంతా ప్రజల్లోనే తిరుగుతున్నాం కాదా.. తమపై బ్లేడ్ బ్యాచ్ దాడులు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. పిరికితనం, చేతకానితనంతోనే పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు ఉన్నాయని విమర్శించారు. కార్యకర్తలను దగ్గరకు కూడా రానివ్వడని చెప్పారు. పవన్ చుట్టూ రోజుకు మూడు షిఫ్టుల్లో బౌన్సర్లు పనిచేస్తున్నారని తెలిపారు. చుట్టూ బౌన్సర్లను పెట్టుకున్న పవన్ కళ్యాణ్.. బ్లేడ్ బ్యాచ్ అంటూ వ్యాఖ్యలు చేయడం హాస్యాస్పదమని పేర్కొన్నారు. పిరికితనం, చేతకానితనంతోనే పవన్ వ్యాఖ్యలు ఉన్నాయని విమర్శించారు.

# వేర్వేరు రోడ్డు ప్రమాదల్లో నలుగురు మృతి

**అమరావతి,అక్షిత ప్రతినిధి :**

ఏపీలోని పలు జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు దుర్మరణం పాలయ్యారు. అల్లూరి జిల్లా పాడేరు ఘాట్‌రోడ్‌లో నిన్న రాత్రి ప్రమాదవశాత్తు బొలెరో వాహనం లోయలోకి దూసుకెళ్లింది . ఘటనాస్థలంలో బాలిక మృతి చెందగా మరొకరు ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందారు. ఈ ప్రమాదంలో మరో 25 మందికి తీవ్రగాయాలు కావడంతో వారిని పాడేరు ఆస్పత్రికి తరలించారు. బాధితులంతా ఒడిశాకు చెందిన కూలీలుగా గుర్తించారు. కృష్ణా జిల్లా ఘంటసాల మండలం లంకపల్లి వద్ద జరిగిన మరో రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. జాతీయ రహదారిపై తెల్లవారుజామున ఆగి ఉన్న లారీని ఢీకొట్టగా బైక్‌పై ప్రయాణిస్తున్న భార్యాభర్తలు అక్కడికక్కడే చనిపోయారు. మృతులు చల్లపల్లి మండలం పచ్చర్లంక గ్రామానికి చెందినవారిగా గుర్తించారు.

# పెన్షన్లు ఆపించిన ఘనుడు బాబు

## ఆయన మొసలి కన్నీరును ప్రజలు నమ్మరు: సజ్జల

**అమరావతి,**

చంద్రబాబు స్వార్థంతో ఏం చేస్తున్నారో అర్థం కావడంలేదని ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. ఆ స్వార్థంతోనే వాలంటీర్ వ్యవస్థపై చంద్రబాబు కుట్రలు చేశారని మండిపడ్డారు. వాలంటీర్లపై నిమ్మగడ్డ రమేశ్‌తో ఫిర్యాదు చేయించారని పేర్కొన్నారు. వాలంటీర్లను తప్పించాలని లేఖ ఇప్పించింది ఆయనే అని పేర్కొన్నారు. గురువారం మధ్యాహ్నం మీడియాతో మాట్లాడుతూ.. వాలంటీర్ల వ్యవస్థపై కుట్రతో చంద్రబాబుపై ప్రజల్లో వ్యతిరేకత ఇంకా పెరిగిపోయిందని విమర్శించారు. పెన్షన్ల విషయంలో తమపై ప్రజాగ్రహం వస్తుందని టీడీపీ గుర్తించిందని.. కానీ చంద్రబాబు ఎంత సంజాయిషీ ఇచ్చినా జనం నమ్మరని సజ్జల విమర్శించారు. గతంలో ఒకటో తేదీన వాలంటీర్ వ్యవస్థ ద్వారా రాష్ట్రంలో 80 శాతం పెన్షన్ పంపిణీ పూర్తయ్యేదని.. కానీ ఇప్పటివరకు 60 శాతం పెన్షన్ల పంపిణీ మాత్రమే జరిగిందని చెప్పారు. పైగా స్వయంగా వెళ్లి తెచ్చుకోవాల్సి రావడంతో వృద్ధులు, దివ్యాంగులు కష్టపడుతున్నారని తెలిపారు. ఈ విషయంలో చంద్రబాబుపై ప్రజల్లో వ్యతిరేకత రావడంతో వాలంటీర్లకు మద్దతుగా మాట్లాడుతున్నారని చెప్పారు. చంద్రబాబుకు సమాజంలో ఉండే అర్హత లేదని విమర్శించారు. ఈసీపై ఒత్తిడి తీసుకొచ్చి పెన్షన్లు అడ్డుకున్నారని తెలిపారు. ప్రధాని సభ వైఫల్యాన్ని చంద్రబాబు, దగ్గుబాటి పురంధేశ్వరి రాష్ట్ర పోలీసులపై రుద్దే ప్రయత్నం చేశారని సజ్జల అన్నారు. 20 మంది ఎస్పీలపై పురంధేశ్వరి ఫిర్యాదు చేయడం దారుణమని అన్నారు. పవన్ పార్టీ ఎందుకు పార్టీ పెట్టారో అర్థం కావడం లేదు.. ఎన్నికల ముందే కూటమి దివాలీ తీసిందని విమర్శించారు. షర్మిల తెలంగాణలో ఎందుకు పార్టీ పెట్టారో తెలియదు.. ఏపీకి వచ్చి ఎందుకు పోటీ చేస్తున్నారో తెలియదు.

# మిమ్స్‌లో సమ్మెకు సంపూర్ణ మద్దతు

## సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు

**విజయవాడ,అక్షిత ప్రతినిధి :**

సీపీఎం రాష్ట్ర కమిటీ సమావేశం గురువారం విజయవాడలో ప్రారంభమైంది. ఈ భేటీలో పోలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ మిమ్స్ ఆంధ్రపేపర్ లిమిటెడ్ కార్మికుల నిరవధిక సమ్మెలకు సీపీఎం సంపూర్ణ మద్దతు తెలుపుతుందన్నారు. కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణం పరిస్కరించాలని డిమాండ్ చేశారు. మిమ్స్‌లోనూ, ఆంధ్రపేపర్ లిమిటెడ్‌లోనూ యాజమాన్యాల మొండి వైఖరి వల్లే కార్మికుల నిరవధిక సమ్మెలు సాగుతున్నాయన్నారు. ఆంధ్రపేపర్ లిమిటెడ్‌లో గత 4 సంవత్సరాల నుంచి వేతన ఒప్పందాలు చేయకుండా యాజమాన్యం కాలయాపన చేసిందని శ్రీనివాసరావు ఆరోపించారు. గత 6 ఏళ్ళ నుంచి ప్రతి సంవత్సరం సుమారు రూ. 200 కోట్ల నికర లాభాలు ఆర్జించిందన్నారు. గుర్తింపు యూనియన్ ఎన్నికలు జరగకుండా కోర్టులను అడ్డుపెట్టుకొని నాటకాలు ఆడుతోందని మండిపడ్డారు. సీనియర్ కార్మికులను తొలిగించి.. కొత్త కార్మికులను విధుల్లోకి తీసుకుని వారికి చట్టవిరుద్ధంగా తక్కువ జీతాలు చెల్లిస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణం స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నామని శ్రీనివాసరావు అన్నారు.

# కడప నంద్యాల జిల్లాల్లో నిజం గెలవాలి

## నారా భువనేశ్వరి పర్యటన

**కడప అక్షిత ప్రతినిధి :**

టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి జిల్లా పర్యటన కొనసాగుతోంది. మండుటెండను కూడా లెక్క చేయకుండా భువనేశ్వరిని కలిసేందుకు భారీగా టీడీపీ కార్యకర్తలు, ప్రజలు తరలివచ్చారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధి కోసం చంద్రబాబు రాత్రింబవళ్లు కష్టపడ్డారన్నారు. వైసీపీ రాక్షసపాలనలో టీడీపీ కార్యకర్తలను చంపడం, హింసించడం, ఇబ్బందులు పెట్టడం అలవాటుగా మారిందని విమర్శించారు. వైసీపీ చేసే ప్రతీ తప్పును చంద్రబాబుపై నెట్టేస్తున్నారని మండిపడ్డారు. గంజాయి, ఇసుక, భూకబ్జాలు, కల్తీ మద్యం మాఫియా ముఠాలలో ఏపీని వైసీపీ ముందు వరుసలో నిలబెట్టిందని భువనేశ్వరి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా.. నిజం గెలవాలి యాత్రలో భాగంగా ఈరోజు ఉదయం జిల్లాలకు చేరుకున్న భువనేశ్వరి ముందుగా నగరంలోని 44 డివిజన్ చమ్మమియాపేటకు చేరుకున్నారు. ఈ సందర్భంగా చెంద్రాయుడు అనే భాదితుడి కుటుంబాన్ని పరామర్శించారు. చెంద్రాయుడు చిత్రపటానికి పూలమాలవేసి భువనేశ్వరి పరామర్శించారు. కడప, నంద్యాల పార్లమెంటు నియోజకవర్గాల్లో భువనేశ్వరి నిజం గెలవాలి పర్యటన సాగనుంది. కడప, ప్రొద్దుటూరు, డోన్, నంద్యాల, శ్రీశైలం, పాణ్యం, నందికొట్కూరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో భువనమ్మ పర్యటించనున్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టు సమయంలో మనస్తాపానికి గురైై మృతిచెందిన కార్యకర్తల కుటుంబాలను పరామర్శించనున్నారు. ఈరోజు నుంచి మొదలయ్యే టూర్‌లో 12 మంది కార్యకర్తల కుటుంబాలను భువనేశ్వరి పరామర్శించనున్నారు. నందికొట్కూరులో 1, పాణ్యంలో 2, శ్రీశైలంలో 3, నంద్యాలలో 2, డోన్‌లో 2, ప్రొద్దుటూరులో 1, కడపలో 1 కుటుంబాలను భువనేశ్వరి పరామర్శిస్తారు.

# ఇళ్ల స్థలాల పేరుతో భారీగా కమిషన్లు

## ధరలను పెంచి కోట్లు కొల్లగొట్టిన వైసిపి

## టిడిపి ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి ఆరోపణలు

**రాజమండ్రి, అక్షిత ప్రతినిధి :**

ఇళ్ల స్థలాల పేరుతో వైసీపీ నేతలు భారీగా కమిషన్లు కొట్టేశారని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. అలాగే భూముల ధరలను పెంచి కోట్లాది రూపాయలు నొక్కేశారని అన్నారు. గురువారం నాడు టీడీపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తూర్పుగోదావరి జిల్లాలో అన్ని స్థానాల్లో టీడీపీ, బీజేపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థులు గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. జగనన్న ఇళ్ల స్థలాల పేరుతో వైసీపీ నేతలు దోపిడీ చేశారన్నారు. పింఛన్ల పంపిణీపై జగన్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.కుట్రలు, కుతంత్రాలతో జగన్ మళ్లీ జనాన్ని మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. వైసీపీ కార్యకర్తలను వలంటీర్లుగా నియమించుకున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ పథకాలపై ప్రచార పిచ్చితో జగన్ ఫొటోపెట్టుకున్నాడన్నారు. పిచ్చి తుగ్లక్ జగన్‌ను పిచ్చాస్పత్రిలో చేర్చాలని చెప్పారు. పిల్లలకు ఇచ్చే గుడ్డుపై దుర్మార్గుడు జగన్ ఫొటో ఎందుకని ప్రశ్నించారు. అధికారులు తటస్థంగా వ్యవహరించి ప్రజాస్వామ్య బద్ధంగా పనిచేయాలని సూచించారు. కొంతమంది రాజమండ్రిలో ఇసుక డ్రెడ్జింగ్ చేస్తున్నారని అన్నారు. తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ వైసీపీకి వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. వైసీపీ మూర్ఖులను ప్రజలు ఇంటికి పంపడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా పనిచేసిన అదికారులను మార్చాలని ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తానని చెప్పారు. కాపు రిజర్వేషన్ల కోసం ముద్రగడ పద్మనాభం ఉద్యమం చేసి ఏం సాధించారని ప్రశ్నించారు. కాపులకు రిజర్వేషన్లు అవసరం లేదని చెప్పిన జగన్‌కు ముద్రగడ ఏలా మద్దతిస్తున్నారని నిలదీశారు. రాజమండ్రి రూరల్ నియోజకవర్గంలో జనసైనికులంతా తనకు సహకరిస్తున్నారని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు.

# తెలంగాణలో మండుతున్న ఎండలు

## పలు ప్రాంతాల్లో 42 డిగ్రీల నమోదు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణలో ఎండలు మండుతున్నాయి. దీనికితోడు వడగాలుల వీస్తున్నాయి. ప్రజలు యటకు రావాలంటేనే జంకుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా చాలా ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలకు చేరాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు భానుడు నిప్పులు కురిపిస్తున్నాడు. ఎండలకు తోడు వడగాలులు సైతం వీస్తుండడంతో జనం అల్లాడుతున్నారు. గురువారం అత్యధికంగా నల్గొండ జిల్లాలో నిడమనూరులో 43.5 డిగ్రీలకు ఉష్ణోగ్రత రికార్డయ్యింది. తీక్య తండా (నల్గొండ)లో 43.4, ధరూర్ 43.4, పెబ్బేరు (వనపర్తి) 43.3, నాంప్లలె (నల్గొండ) 43.2, కోరట్‌పల్లి (నిజామాబాద్) 43.1, బుగ్గబావి గూడ (నల్గొండ) 43.1, తిరుమలగిరి (నల్గొండ) 43.1, తెలిదేవరపల్లె (నల్గొండ) 43, వడ్డేపల్లి (జోగులాంబ) 43 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైనట్లు టీఎస్‌డీపీఎస్ పేర్కొంది. ఇదిలా ఉండగా.. రాగల మూడురోజుల గరిష్ఠ ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. శుక్ర, శనివారాల్లో భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. ఆదివారం రాష్ట్రంలో పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. ఉరుములు, మెరుపులు, గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో వర్షం అవకాశం ఉందని పేర్కొంది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. సోమవారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిధిలో ఈదురుగాలులతో వానలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ వివరించింది.

# ఆగివున్న లారీని ఢీకొన్న ఆటో

## ప్రమాదంలో ఇద్దరు వ్యక్తుల మృతి

**సూర్యాపేట,**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అంజనాపురి కాలనీ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న లారీని ఆటో ఢీకొట్టగా, దాన్ని మరో వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు ప్రయాణికులు మృతి చెందగా, మరో 20 మంది వరకు తీవ్రంగా గాయపడినట్లు తెలుస్తోంది.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృత దేహాలను స్వాధీనం చేసుకున్నారు. క్షతగాత్రులను సమీప ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న వారిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. మృతుల వివరాలు తెలియాల్సి ఉంది.

# సందేశ్‌ఖాళీ ఘటనపై హైకోర్టు ఆగ్రహం

## ప్రభుత్వానికి ఇది సిగ్గుచేటన్న ధర్మాసనం

## టీఎంసీ నేత షేక్ షాజహాన్ అకృత్యాలపై మండిపాటు

## నిందితుడిని పట్టుకునేందుకు 55 రోజులు కాలయపాన

## మమతా బెనర్జీ ప్రభుత్వ తీరుపై ఆక్షేపణ

**కోల్‌కతా, అక్షిత ప్రతినిధి :**

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వంపై కోల్‌కతా హైకోర్టు గురువారం నాడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. సందేశ్‌ఖాళి ఘటనకు సంబంధించి అఫిడవిట్లపై చీఫ్ జస్టిస్ టీఎస్ శివజ్ఞానం నేతృత్వంలోని ధర్మాసనం విచారించింది. సందేశ్‌ఖాళిలో టీఎంసీ నేత షేక్ షాజహాన్, అతని అనుచరులు దోపిడీ, భూ కబ్జా, లైంగిక వేధింపుల గురించి బయటకు వచ్చిన సంగతి తెలిసిందే. షాజహాన్ నుంచి టీఎంసీ ప్రభుత్వం కాపాడటం సరికాదని అభిప్రాయ పడింది. 'సందేశ్ ఖాళిలో జరిగిన దారుణాలపై దాఖలైన ఒక్క అఫిడవిట్ నిజమైనా సరే సిగ్గుచేటు. పశ్చిమ బెంగాల్‌లో అసలు మహిళలకు రక్షణ ఉందా..? మహిళల వేధింపులకు సంబంధించి ఒక్క అఫిడవిట్ రుజువు అయినా సరే రాష్ట్రానికి ఉన్న పేరు పోతుంది. ఇందుకు సందేశ్ ఖాళి జిల్లా యంత్రాంగం, అధికార పార్టీ నైతిక బాధ్యత వహించాల్సి ఉంటుంది అని' చీఫ్ జస్టిస్ టీఎస్ శివజ్ఞానం ఆగ్రహం వ్యక్తం చేశారు. సందేశ్ ఖాళిలో జరిగిన దారుణాలు వెలుగులోకి వచ్చిన తర్వాత ప్రధాన నిందితుడు షేక్ షాజహాన్‌ను అరెస్ట్ చేయడంలో పోలీసులు నిర్లక్ష్యంగా ఉన్నారు. అన్ని వర్గాల నుంచి ఒత్తిడి రావడంతో 55 రోజుల తర్వాత అరెస్ట్ చేశారు. ఆ అంశంపై సీజే శివజ్ఞానం మండిపడ్డారు. 'నిందితుడుని పట్టుకునేందుకు ఇంత సమయం ఎందుకు పట్టింది. షాజహాన్‌ను పట్టుకునేందుకు 55 రోజులు ఎక్కడ పరుగెత్తారు. దాగుడు మూతలు ఎక్కడ ఆడారు. మీరు కళ్లు మూసుకుంటే ప్రపంచం నల్లగా మారదు అని' సీజే తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పశ్చిమ బెంగాల్ లోని సందేశ్‌ఖాళీ గ్రామం ఇటీవల వార్తల్లో నిలిచిన విషయం తెలిసిందే. అధికార తృణమూల్ కాంగ్రెస్ కు చెందిన షాజహాన్ షేక్, అతడి అనుచరులు.. మహిళలపై అకృత్యాలకు పాల్పడటమే గాక, వారి భూములను బలవంతంగా లాక్కొన్నట్లు వచ్చిన ఆరోపణలు దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపాయి. ఈ ఘటనలపై దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన సందర్భంగా మమతా బెనర్జీ ప్రభుత్వంపై కలకత్తా హైకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. పౌరుల భద్రతకు ముప్పు ఏర్పడితే.. అందుకు ప్రభుత్వానిదే పూర్తి బాధ్యత అని స్పష్టంచేసింది. ఈ వివాదంపై దర్యాప్తు జరిపించాలని దాఖలైన అఫిడవిట్‌లపై స్పందిస్తూ.. 'అఫిడవిట్ లో పేర్కొన్న ఒక్క విషయం నిజమైనా, అందులో ఒక శాతం వాస్తవమున్నా అది సిగ్గుచేటు. అధికార పార్టీ, స్థానిక యంత్రాంగం అందుకు పూర్తి నైతిక బాధ్యత వహించాలి' అని ఘాటు వ్యాఖ్యలు చేసింది. అలాగే అరెస్టు తప్పించుకునేందుకు షాజహాన్ షేక్ కొంతకాలంపాటు అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు. 55 రోజుల పాటు షాజహాన్ పరారీలో ఉండడంపై కోర్టు అసహనం వ్యక్తంచేసింది. ఫిబ్రవరి నెలలో పోలీసులు అతడిని అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ కేసు న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది. ఇదిలాఉంటే, షాజహాన్ అకృత్యాలకు ఎదురొడ్డి నిలిచిన రేఖా పత్రా.. అక్కడి మహిళలు చేపట్టిన ఆందోళనలకు నాయకత్వం వహించారు. అతడి అనుచరుల బెదిరింపులకు లొంగకుండా ధైర్యంగా ముందుకొచ్చి పోలీసులకు ఫిర్యాదు చేయడమే గాక.. కోర్టులో వాంగ్మూలం ఇచ్చారు. ఆమెకు బెంగాల్‌లోని బసిర్‌హట్ స్థానం నుంచి భాజపా టికెట్ ఇచ్చిన సంగతి తెలిసిందే.

# రుణమాఫీపై మాట తప్పిన కాంగ్రెస్

## బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

**నాగర్‌కర్నూలు,**

అధికారంలోకి వచ్చిన వెంటనే రుణమాఫీ చేస్తామని చెప్పి.. ఇచ్చిన మాటను తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాగర్‌కర్నూలు ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరగానే డిసెంబర్ 9న రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామన్న హామీ అటకెక్కినట్లేనా అని ప్రశ్నించారు. రైతులకు పెట్టుబడి సాయంగా కొత్త రుణాలు కావాలంటే, పాత అప్పు చెల్లించాల్సిందేనని బెదిరిస్తున్నారని.. రైతుల మెడపై కత్తి పెట్టి మరీ వేధిస్తూ బ్యాంకర్లు డబ్బులు వసూలు చేస్తున్నారని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. అయ్యా.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మీకు డిసెంబర్ 9 గుర్తుందా? లేదా? అని నిలదీశారు. అధికారం మత్తులో మునిగి, ప్రతిపక్ష ఎమ్మెల్యేల కొనుగోలులో పడి ఆ తేదీ, రైతులకు ఇచ్చిన రుణమాఫీ హామీ మరిచిపోయారా? అని ప్రశ్నించారు. అధికారం దక్కగానే ప్రజలకిచ్చిన హామీలన్నీ 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి, వాటిని తుంగలో తొక్కుతున్న కాంగ్రెస్.. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో అన్నదాతల ఆగ్రహానికి మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

# నీలం మధుకు టిక్కెట్‌పై కాటా ఆగ్రహం

## ఇద్దరి మధ్య సయోధ్యకు దిగిన కొండా సురేఖ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

మెదక్ పార్లమెంటును గెల్చుకునే క్రమంలో నేతల మధ్య సయోధ్యకు కాంగ్రెస్ రంగంలోకి దిగింది. అసెంబ్లీ ఎన్నికల నాటి నుంచి నీలం మధు, కాటా శ్రీనివాస్ గౌడ్ మధ్య రాజకీయ పంచాయితీ కొనసాగుతున్న విషయం తెలిసిందే. తాజాగా మెదక్ ఎంపీ అభ్యర్థిగా నీలం మధును కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. ఈ నేపథ్యంలో పటాన్‌చెరు కాంగ్రెస్ ఇంచార్జి కాటా శ్రీనివాస్ గౌడ్, నీల మధు మధ్య సయోధ్య కుదుర్చేందుకు మంత్రి కొండా సురేఖ రంగంలోకి దిగారు. ఈ క్రమంలో కొండా సురేఖ నీలం మధుతో కలిసి కాటా శ్రీనివాస్ గౌడ్, ఆయన భార్య సుధారాణిని కలిశారు. ఈ సందర్భంగా కాటా సుధారాణి.. కొండా సురేఖ ముందే నీలం మధుపై మండిపడ్డారు. దీంతో నీలం మధు ఏదో చెప్పబోతుండగా, సుధారాణి అడ్డుకున్నారు. కాంగ్రెస్ పార్టీ మీద ఉన్న మర్యాదతోనే నీలం మధుని ఏమనలేకపోయాం. లేదంటే నీలం మధు చెంప పగలకొట్టాలనుకున్నా.. నా భర్తను ఇష్టమొచ్చినట్లు మాట్లాడిండు.. మధుకి కామన్ సెన్స్ లేదంటూ సుధారాణి కడిగిపారేశారు. ఇక కొండా సురేఖ సుధారాణిని సముదాయించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో నీలం మధు బీఎస్పీ తరపున పోటీ చేసి కాటా శ్రీనివాస్ ఓటమికి కారణం అయ్యారని ఆయన అనుచరులు ఆరోపించిన సంగతి తెలిసిందే. ఇంత చేసినా కూడా మళ్లీ నీలం మధును ఎంపీ అభ్యర్థిగా ప్రకటించడాన్ని కాటా శ్రీనివాస్ వ్యతిరేకించారు. తన గెలుపును అడ్డుకున్న నీలం మధుకి టికెట్ ఎలా ఇస్తారని శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ హైకమాండ్‌ను ప్రశ్నించినట్లు సమాచారం.

## కాంగ్రెస్, బిఆర్ఎస్ డైవర్షన్ పాలిటిక్స్

కరీంనగర్, కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నాయని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ అన్నారు. కాంగ్రెస్ కాళేశ్వరం అంటే బీఆర్ఎస్ కృష్ణ వాటర్ అని తప్పించుకునే ప్రయత్నాలు చేస్తున్నాయని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ఫోన్ ట్యాపింగ్ అంటే బీఆర్ఎస్ నీళ్లు ఇవ్వట్లేదని అంటుందన్నారు. గురువారం నాడు బీజేపీ కార్యాలయంలో బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైందన్నారు. 6 గ్యారెంటీల అమలుపై చర్చ నడుస్తోందన్నారు. మహిళలకు రూ. 2500 , రూ. 4000 పెన్షన్ ఎక్కడ అని అడుగుతున్నారని చెప్పారు. రైతు భరోసా రూ.15 వేలు ఎక్కడని రైతులు కాంగ్రెస్ నేతలను ప్రశ్నిస్తున్నారన్నారు. వ్యవసాయ కూలీలు రూ.15 వేలు ఇవ్వట్లేదని, వడ్లకు రూ. 500 బోనస్ ఎందుకు ఇవ్వట్లేదని రైతులు నిలదీస్తున్నారన్నారు. ఈ హామీలన్నింటిపై ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకథ ఉందన్నారు. లోక్‌సభ ఎన్నికల కోసం కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటయ్యాయని ఆరోపించారు. 100రోజుల పాలనపై మాట్లాడిన బీఆర్ఎస్ నేతలు 6 గ్యారెంటీలపై ఎందుకు ప్రశ్నించడం లేదని బండి సంజయ్ అన్నారు.


# ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు



కొడంగల్, అక్షిత ప్రతినిధి :

కొడంగల్ మండలంలోని టేకులకోడు గ్రామపంచాయతీలో రంజాన్ ఉపవాసం చేస్తున్న ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం జరిగింది కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ ప్రెసిడెట్. తర్యానయక్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపిటిసి రాములు గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజు కొడంగల్ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఆసిఫ్ ఖాన్ పాల్గొనడం జరిగింది.

# అంజనీపురి కాలనీ వద్ద ఆటో ప్రమాదం



అక్షిత ప్రతినిధి :

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అంజనపురి జంక్షన్ వద్ద ఆటో లారీ ప్రమాదంలో ఇద్దరూ అక్కడికక్కడే మరణించారు ఒకరు స్థానిక జనరల్ ఆసుపత్రికి చనిపోయారు. మిగతావారు గాయాలతో చికిత్స పొందుతున్నారు.ఆటో ప్రమాదం లో బాలెంల సాంఘిక సంక్షేమ పాఠశాల లో పనిచేసే(చింతరెడ్డి సరిత, బొప్పని పావని,కలకోట్ల లావణ్య) ముగ్గురు టీచర్లు బాలెంల నుండి సూర్యాపేటకు ఆటోలో వస్తుండగా చింత రెడ్డి సరితా సంఘటన స్థలంలో చనిపోయింది మిగతా ఇద్దరికీ తీవ్ర గాయాలు కాగా సూర్యాపేట ఆస్పత్రికి తరలించారు.లావణ్య పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్ కు తరలించారు.ఆటోలో ఒకే కుటుంబానికి చెందిన ఆరవపల్లి మండలం కసర్లపాడు గ్రామానికి చెందిన నలుగురు ఉన్నారు..తల్లి కొమ్ము సువర్ణ తో పాటు ఆమె కూతురు గొలుసు సంధ్య తో పాటు సంధ్య పిల్లలు మొక్షిత్,వేదస్విని ప్రయనిస్తున్నారు..వీరిలో 17 నెలల పాప వేదస్విని చనిపోగా,మొక్షిత్ పరిస్థితి విషమంగా ఉండటంతో హైద్రాబాద్ తరలించారు.

# మాదిగల ద్రోహి కాంగ్రెస్ పార్టీ

## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ.

జనగామ, అక్షిత ప్రతినిధి:

తెలంగాణలో 12 శాతానికి పైగా ఉన్న మాదిగలకు పార్లమెంట్ స్థానాల్లో అవకాశం కల్పించకుండా కాంగ్రెస్ తీరని ద్రోహం చేసిందని, తన ముఖ్యమంత్రి సీటును కాపాడుకోవడం కోసం మాలలతో కుమ్మక్కై రేవంత్ రెడ్డి నమ్మిన మాదిగల్ని నట్టేట ముంచారని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ ఆగ్రహం వ్యక్తం చేశారు.జనగామ జిల్లా కేంద్రంలో పార్లమెంటు సీట్లలో కాంగ్రెస్ పార్టీ మాదిగలకు తీవ్ర అన్యాయం చేసిందని నిరసిస్తూ మందకృష్ణ మాదిగ ఆదేశాలతో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, మరియు అనుబంధ విభాగాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెస్ పి జిల్లా అధ్యక్షులు గద్దల కిషోర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పైసా రాజశేఖర్ మాదిగ గార్లతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... పార్లమెంట్ సీట్లలో తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీలకు మూడు సీట్లు ఉంటే, రాష్ట్రంలోనే అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు ఒక్క సీటు కూడా ఇవ్వకుండా రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాదిగలకు ద్రోహం చేసిందని మండిపడ్డారు.దళితుల్లో 20% గళ్ళ మాలలకు రెండు సీట్లు కేటాయించి ఊరుకొక్కరు లేని బైండ్ల కులానికి ఒక సీటు ఇచ్చిన రేవంత్ రెడ్డి, దళితుల్లో 75% గల మాదిగలకు ఒక్క సీటు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ లో నాలుగు శాతం జనాభా కలిగిన తమ రెడ్డి కులానికి ఆరు సీట్లను కేటాయించుకున్న రేవంత్ రెడ్డి, 12 శాతం జనాభా గల మాదిగలకు స్థానమే లేకుండా చేయడం, 50% జనాభా కలిగిన బీసీలకు 2 స్థానాలే కేటాయించి ద్రోహం చేశాడని, కాంగ్రెస్ ముమ్మాటికీ ప్రజా ప్రభుత్వం కాదు, రెడ్ల, మాలల ప్రభుత్వమేనని అన్నారు.మాదిగల మద్దతుతోనే నేను ఈ స్థాయికి ఎదిగిన అని, నాసొంత కులం నన్ను పట్టించుకోకపోయినా మాదిగలు మాత్రం నా ప్రతి ఎదుగుదలలో వెన్నంట ఉన్నరని అనేక వేదికల మీద మాట్లాడిన రేవంత్ రెడ్డి ఇప్పుడు మాదిగలకు అవకాశాలను ఇవ్వకుండా అవమాన పరుస్తూ నమ్మకద్రోహానికి పాల్పడ్డాడని అన్నారు. నాగర్ కర్నూల్, పెద్దపల్లి, వరంగల్ స్థానాల్లో కాంగ్రెస్ లో దశాబ్దాల తరబడి సేవ చేస్తూ టికెట్ ఆశించిన మాదిగ నేతల రాజకీయ ఎదుగుదలను సమాధి చేశారని మండిపడ్డారు.పదవుల కోసం కండువాలు మార్చే రాజకీయ అవకాశవాది కడియం శ్రీహరికి మందకృష్ణ మాదిగ గారిపై మాట్లాడే నైతిక హక్కు లేదని హెచ్చరించారు.. 40 ఏళ్ల తన రాజకీయ జీవితంలో ఏమాదిగను రాజకీయంగా ఎదగనీయకుండా, కుట్రలు చేస్తూ స్వార్థంతో మాదిగల అవకాశాలను లాక్కుంటూ ద్రోహం చేశాడని, నేడు పార్టీ మారీ మాదిగలకు వచ్చె స్థానాన్ని తన బిడ్డకు ఇప్పించుకొని నమ్మకద్రోహం చేశాడనీ మండిపడ్డారు.మాదిగలకు ద్రోహం చేసిన పార్టీలన్నీ కాలగర్భంలో కలిసిపోయాయని, కాంగ్రెస్ పార్టీకి కూడా అదే గతి పడుతుందని హెచ్చరించారు.కాంగ్రెస్ తమ నిర్ణయాన్ని ఉపసంహరించుకొని రెండు పార్లమెంట్ స్థానాలను మాదిగలకే కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎంపీ స్థానాల్లో మాదిగలకు ఒక్క సీటు కూడా కేటాయించని కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి వైఖరికి నిరసనగా పది రోజుల పాటు నిరసన కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తామని, ప్రచారాలు కాదు, ఆచరణలో కాంగ్రెస్ నైజాన్ని, మన వర్గాలకు చేస్తున్న ద్రోహాన్ని గ్రహించి ప్రజలు కాంగ్రెస్ కు తగిన రీతిలో గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చుంచు రాజు మాదిగ, ఎమ్మెస్ పి జిల్లా అధికార ప్రతినిధి సందేన రవీందర్ మాదిగ, విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు తల్లపల్లి కుమార్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోట్ల మహేష్ మాదిగ, ఎమ్మెస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఉదయ్ కిరణ్ మాదిగ, ఎమ్మెస్ పి జిల్లా నాయకులూ నిర్మల భాస్కర్ మాదిగ, గువ్వల రవి మాదిగ, గుర్రం శ్యామ్ సన్ మాదిగ, అరురి శ్రీనివాస్ మాదిగ, నలిమల నాగరాజు మాదిగ, రడపాక అధాం మాదిగ, కంతి చరణ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నేతలు అల్వాల అనిల్ మాదిగ, గాదేపాక మహేందర్ మాదిగ, గుర్రం నవీన్ మాదిగ, అశోక్ మాదిగ, ఎమ్మెస్ పి నేతలు నల్ల అంజయ్య, గడ్డం ఆనందం, కంతి రాము తదితరులు పాల్గొన్నారు.



# వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి



రాయపర్తి అక్షిత ప్రతినిధి

మండలంలోని వెంకటేశ్వర పల్లి గ్రామ మాజీ సర్పంచ్ గూభ యాకమ్మ ఎల్లయ్య మనవడు శ్రీకాంత్ వివాహ వేడుక గురువారం జరగగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జీనుగు అనిమిరెడ్డి జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్ మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి బంధం వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దివ్య ఖురాన్ బహూకరణ



కోడంగల్, అక్షిత ప్రతినిధి:

కోడంగల్ నియోజకవర్గం సి ఏ సి ఎస్ చెర్మెన్ ఏ.శివ కుమార్ గుప్తా, కె.మురహరి వశిష్ట గురువారం పట్టణంలోని మక్కా మసీదు కమిటీ మాజీ ఉప సర్పంచ్ గౌసన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గురువారం మసీదులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సి ఎ సి ఎస్ చెర్మెన్ ఏ .శివ కుమార్ గుప్తా, కె . మురహరి వశిష్ట శాలువా, పూలమాలలతో సన్మానించిన అనంతరం కమిటీ మాజీ ఉప సర్పంచ్ గౌసన్ ఆధ్వర్యంలో పవిత్ర దివ్య ఖురాన్ ను బాహుకరించారు. ఈ సందర్భంలో మాజీ ఉప సర్పంచ్ గౌసన్ మాట్లాడుతూ గత 16 సంవత్సరాలు పవిత్ర రంజాన్ మాసంలో ఈ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం నియోజక వర్గానికి చెందిన ప్రముఖులకు దివ్య ఖురాన్ ను బహుకరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ మాజీ ఉప సర్పంచ్ గౌసన్, అబ్దుల్ కరీం ఆశ్రఫీ, సయ్యద్ మునీర్ కొ-ఆప్షన్ మెంబర్ కోడంగల్ మున్సిపల్, ఆసిఫ్ ఖాన్, సయ్యద్ వహెద్ రజా, ఎస్ ఎస్ కే సలీం, సయ్యద్ ఇసాక్ పాషా, ఎండి జావీద్, నిసార్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి: ఎంపీడీవో రఘురామకృష్ణ....



జనగామ, అక్షిత ప్రతినిధి:

రైతుల పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు సెంటర్లలోనే విక్రయించాలని ఎంపీడీవో రఘురామకృష్ణ తెలిపారు. జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని కేశిరెడ్డి పల్లి, బండ నాగారం గ్రామాల్లో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులతో కలిసి గురువారం రోజున ఆయన ప్రారంభించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా అన్ని సదుపాయాలు చేస్తూ ప్రభుత్వం ప్రకటించిన ధరకు విక్రయించి రైతులందరూ కొనుగోలు కేంద్రంలోని విక్రయించాలన్నారు. అర్తి వ్యాపారులకు ఇచ్చి దళారుల వద్ద మోసపోవద్దన్నారు... కనీస మద్దతు ధర ఏ గ్రేడ్ ధర: 2203, కామన్ గ్రేడ్ ధర:2183 పొందవచ్చు అన్నారు.

# జనగామ జిల్లా కెమిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు బుక్క రవిందర్ మృతి...

జనగామ, అక్షిత ప్రతినిధి:

జనగామ జిల్లా కెమిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బుక్క రవీందర్ (69) గురువారం సాయంత్రం మృతి చెందారు. గత కొన్ని మాసాలుగా అస్వస్థతతో ఉన్న రవీందర్ హైదరాబాదులో చికిత్స పొందుతూ ఈరోజు శాశ్వతంగా కన్నుమూశారు. గత మూడు దశాబ్దాలుగా కెమిస్ట్రీ అసోసియేషన్ నాయకునిగా సేవలందించిన రవీందర్ మృతి పట్ల అసోసియేషన్ కార్యదర్శి దేవరాజ్, కెమిస్ట్ నాయకులు, ఐఎంఏ నాయకులు, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, జనగామ సీనియర్ డాక్టర్ డి. లవ కుమార్ రెడ్డి, కేయిస్ట్ నాయకుడు దోర్నాల వెంకటేశ్వర్లు సంతాపం ప్రకటించారు. హైదరాబాదు నుండి రవీందర్ పార్థివదేహాన్ని జనగామ తీసుకువచ్చారు. అంత్యక్రియలు శుక్రవారం ఉదయం జనగామలో నిర్వహిస్తారని కుటుంబ సభ్యులు తెలిపారు.



# స్టీఫెన్ రవీంద్రపై సీఎంకు గంగాధర్ ఫిర్యాదు

## తన సస్పెన్షన్ అక్రమం

## హైకోర్ట్ ఆదేశాలు భేఖాతర్

## పోలీసు శాఖలో కలకలం



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

కబ్జాదారులతో కుమ్మక్కై తనపై అక్రమంగా సస్పెన్షన్ వేటు వేశారు. అక్రమార్కుల గుండెల్లో రైళ్ళు పరుగెత్తిస్తూ వృత్తి నిబద్ధతతో పనిచేసి పోలీస్ ఉన్నతాధికారుల ప్రశంసలు పొందిన తనపై సైబరాబాద్ మాజీ సీపీ, ప్రస్తుత హోంగార్డ్స్ ఐజీ స్టీఫెన్ రవీంద్ర సస్పెన్షన్ వేటు వేయడం అక్రమమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కమాండ్ కంట్రోల్ డీఎస్పీ మదనం గంగాధర్ ఫిర్యాదు చేశారు. సబార్డినేట్లు తమ ఉన్నతాధికారిపై ఫిర్యాదు చేసే విధానం అన్ని ప్రభుత్వ శాఖల్లో సహజంగా ఉన్నప్పటికి పోలీసు శాఖలో మాత్రం అత్యంత అరుదుగా చోటు చేసుకుంటుంది. డిసిప్లేనరీ డిపార్ట్ మెంట్ కావడంతో తమకన్నా ఎక్కువ హోదాలో ఉన్న అధికారులపై కింది స్థాయిలో పనిచేసే వారు ఫిర్యాదు చేయడమన్నదే జరగదు. ఆటు పోట్లు ఎదురైనా మిన్నకుండి పోతారు. కానీ తాజాగా ఓ పోలీసు అధికారి ఏకంగా అడిషనల్ డిజీపీపైనే ఫిర్యాదు చేయడం కలకలం సృష్టిస్తోంది. నార్సింగిలో ఇన్సెపెక్టర్ గా పనిచేసిన ఎం.గంగాధర్ అడిషనల్ డీజీ స్టీఫెన్ రవీంద్రపై గురువారం ఫిర్యాదు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి, డీజీపీ రవి గుప్తా, హోం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, హోం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, డీఓపీటీకి ఈ ఫిర్యాదు కాపీలను పంపించారు. ఓ భూ వివాదంలో తల దూర్చానంటూ ఎలాంటి విచారణ జరపకుండానే తనను సస్పెండ్ చేశారని గంగాధర్ అందులో పేర్కొన్నారు. అప్పటి జిల్లాకలెక్టర్, పోలీసు కమీషనర్ ఆదేశాల మేరకే తాను కేసు నమోదు చేశానని, అయితే ల్యాండ్ గ్రాబర్స్ పై కేసు ఎందుకు పెట్టావంటూ తనను సస్పెండ్ చేశారని గంగాధర్ వివరించారు. శంకర్ పల్లి మండలం జన్వాడ గ్రామంలోని సర్వే నెంబర్ 68, కొల్లూరు శివారులోని 278 సర్వే నెంబర్ లకు సంబంధించి ఓవర్ లాప్ భూ వివాదంలో కేసులు నమోదు చేశానన్న కారణంతో తనను సస్పెండ్ చేశారన్నారు. సస్పెండ్ అయిన అధికారులపై మూడు నుంచి ఆరు నెలల లోపున డిసిప్లేనరీ యాక్షన్ కమిటీ విచారణ చేసి చర్యలు తీసుకోవాలని జీఓ ఉన్నప్పటికీ, తనకు సంబంధించిన ఫైలును కావాలనే ఏడాదిన్నర పాటు పక్కనపెట్టారని గంగాధర్ ఆరోపించారు. తనను సస్పెండ్ చేయడం వల్ల డిపార్ట్ మెంట్లో తన పరువు పోవడమే కాకుండా తన బ్యాచ్ కు చెందిన వారంతా కూడా డీఎస్సీలుగా పదోన్నతి పొందినా తనకు మాత్రం అన్యాయం జరిగిందన్నారు. స్టీఫెన్ రవీంద్ర తన సస్పెన్షన్ వ్యవహారం గురించి ఎలాంటి రిపోర్టు ఇవ్వకపోవడంతో డిపార్ట్ మెంటల్ ప్రమోషన్ కమిటీ తనకు ప్రమోషన్ ఇవ్వలేదన్నారు. అయితే తన ప్రమోషన్ ను కన్సిడర్ చేయాలంటూ హైకోర్టు కూడా మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చిన ఆ ఆదేశాలను పట్టించుకోకపోవడంతో మరోసారి నోటీసులు పంపించాల్సి వచ్చిందన్నారు. అప్పుడు స్టీఫెన్ రవీంద్ర తన ప్రమోషన్ కు సంబంధించిన నివేదిక డీపీసీకి పంపించడంతో ఆలస్యంగా పదోన్నతి పొందానన్నారు. ఆయన నిర్ణయం వల్ల తాను ఏడాదిన్నర పాటు ఖాళీగా ఉండడంతో పాటు సకాలంలో ప్రమోషన్ పొందలేకపోయానని, తనలా చాలా మంది కింది స్థాయి అధికారులు ఆయన వల్ల ఇబ్బందులు ఎదుర్కొన్నారని గంగాధర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన జీఓను, హైకోర్టు ఆదేశాలను పక్కనపెట్టారని ఆయన ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు.

# తెలంగాణ భవన్‌కు వాస్తు దోషం

## మార్పులు చేర్పులు చేస్తున్న పార్టీ

హైదరాబాద్,

భారాస కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్‌కు వాస్తు మార్పులు చేస్తున్నారు. పార్టీ అధికారం కోల్పోవడంతో పాటు నేతల వలసలు కూడా పెరిగాయి. వాస్తుదోషం కారణంగానే పార్టీకి కష్టాలు వచ్చాయని నేతలు భావిస్తున్నట్టు సమాచారం. దీంతో అవసరమైన మార్పులు.. చేర్పులు చేయాలని నిర్ణయించారు. ఇందులో ప్రధానమైనది కార్యాలయంలోకి వెళ్లే గేటు. తెలంగాణ భవన్ తూర్పు అభిముఖంగా ఉండగా.. వాయువ్య దిశలో ఉన్న గేటు నుంచి రాకపోకలు సాగుతున్నాయి. అలా రావడం మంచిది కాదని, ఈశాన్యం వైపు ఉన్న గేటును ఇకనుంచి రాకపోకలకు వినియోగించాలని నిర్ణయించారు. అందుకు అనుగుణంగా ఈశాన్యం వైపు ఉన్న గేటును సిద్ధం చేస్తున్నారు. వాహనాల రాకపోకలు సాగించేందుకు వీలుగా ర్యాంపు నిర్మిస్తున్నారు. వీధి పోటును దృష్టిలో ఉంచుకొని లక్ష్మీనరసింహస్వామి చిత్రంతో కూడిన ఫ్లెక్సీని కూడా గేటుకు ఏర్పాటు చేశారు. రాకపోకలను వాయువ్యం నుంచి ఈశాన్యం వైపునకు మార్చడానికి ట్రాఫిక్ సమస్య కూడా కారణమని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. బంజారాహిల్స్ రోడ్ నంబర్ 12 వైపు వెళ్లే ప్రధాన రహదారి వెంట వాహనాల రాకపోకలు భారీగా పెరిగాయి. దీంతో తెలంగాణ భవన్‌లోకి వాహనాలు వెళ్లేందుకు ఇబ్బంది ఎదురవుతోంది. ఒకటి, రెండు వాహనాలు కూడా వాయువ్యం దిశలో ఉన్న గేటు వద్ద కాసేపు కూడా నిలిపి ఉంచే పరిస్థితి లేదు. దీంతో ఈశాన్యం గేటును రాకపోకలకు ఉపయోగించడం ద్వారా ట్రాఫిక్ సమస్యను అధిగమించవచ్చని భావిస్తున్నారు. వీటితో పాటు ప్రాంగణం లోపల కూడా అవసరమైన మేరకు స్వల్ప మార్పులు.. చేర్పులు చేస్తున్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



## ఆ విషయంలో తగ్గేదేలే..!

దక్షిణాది కథానాయికల్లో సాయిపల్లవి పంథాయే వేరు. కథాంశాల ఎంపికలో కొత్తదనానికి, ప్రయోగాలకు పెద్దపీట వేస్తుంది. సాయిపల్లవి ఓ సినిమాకు ఒప్పుకుందంటే అందులో ఏదో కొత్తదనం ఉందని ప్రేక్షకులు భావిస్తారు. దక్షిణాదిలో తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్‌ను సృష్టించుకున్న ఈ తమిళ సోయగం 'రామాయణం' చిత్రం ద్వారా బాలీవుడ్‌లోకి అరంగేట్రం చేస్తున్న విషయం తెలిసిందే. మంగళవారం ఈ సినిమా పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది.





## 250 కోట్ల పారితోషికం?

తమిళ అగ్ర కథానాయకుడు దళపతి విజయ్ రాజకీయాల్లోకి ఎంట్రీ ఇవ్వడానికి సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన చివరి సినిమా సన్నాహాల్లో ఉన్నారు. విజయ్ 69వ మూవీగా తెరకెక్కబోతున్న ఈ సినిమాకు హెచ్.వినోద్ దర్శకత్వం వహించనున్నారు. డీవీవీ దానయ్య నిర్మాత. పొలిటికల్ థ్రిల్లర్‌గా తెరకెక్కనున్న ఈ సినిమా విజయ్ రాజకీయ అరంగేట్రానికి ఊపునిచ్చే విధంగా ఉంటుందని ఆయన అభిమానులు అనుకుంటున్నారు. ఈ సినిమాలో విజయ్ యువ రాజకీయ నాయకుడి పాత్రలో కనిపిస్తారని తెలిసింది. ఇదిలావుండగా ఈ సినిమా కోసం విజయ్ తీసుకునే రెమ్యునరేషన్ గురించి తమిళ సినీ వర్గాల్లో ఆసక్తికరమైన చర్చ నడుస్తున్నది. విజయ్ చివర చిత్రం కావడంతో వసూళ్ల పరంగా ఈ సినిమా రికార్డు సృష్టించడం ఖాయమని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఈ సినిమాకు విజయ్ 250 కోట్ల భారీ రెమ్యునరేషన్‌ను తీసుకోబోతున్నారని సమాచారం. అదేగనుక నిజమైతే భారతీయ చిత్రసీమలో అత్యధిక పారితోషికం అందుకున్న హీరోగా విజయ్ చరిత్ర సృష్టించడం ఖాయమని అంటున్నారు. ప్రస్తుతం విజయ్ 'గోట్' (గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్) సినిమాలో నటిస్తున్నారు. వెంకట్‌ప్రభు దర్శకుడు. ఎయిర్‌ఫోర్స్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు.

## గీతాంజలి భయపెడుతూ నవ్విస్తుంది

అంజలి ప్రధాన పాత్రలో నటించిన 'గీతాంజలి' చిత్రం హారర్ కామెడీ ఎంటర్‌టైనర్స్‌లో ఓ ట్రెండ్ క్రియేట్ చేసింది. దీనికి సీక్వెల్‌గా 'గీతాంజలి మళ్లీ వచ్చింది' చిత్రాన్ని తెరకెక్కించారు. శివ తుర్లపాటి దర్శకత్వంలో కోన వెంకట్ నిర్మించారు. అంజలి కెరీర్‌లో 50వ చిత్రమిది కావడం విశేషం. ఈ నెల 11న ప్రేక్షకుల ముందుకు రానుంది. బుధవారం ట్రైలర్‌ను విడుదల చేశారు. హారర్, కామెడీ అంశాల కలబోతగా ట్రైలర్ ఆసాంతం వినోదంతో పాటు ఉత్కంఠను పంచింది.




## అందాలు ఆరబోస్తున్న దేవియాని శర్మ

# బౌరంపేట్ నేరోల్లా వాగు కనుమరుగు అక్రమనిర్మాణాలు జోరు..

**నోటీసులు తో సరిపెడుతూ చేతులు దులుపుకున్నట్లేనా..?**

**రైతుల ఫిర్యాదుతో రంగంలోకి రెవెన్యూ ఇరిగేషన్ జాయింట్ యాక్షన్. టీం అక్రమనిర్మాణాల పై చర్యలు లేనట్టేనా..?**

**బడా నిర్మాణ సంస్థపై అధికారులకు ఇంత ఉదాసీనత ఎందుకో.?**





**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

రింగ్ రోడ్డు పుణ్యమా అని భూములకు రెక్కలు రావడంతో కబ్జాదారులు ఏమైనా వెనకడుగు వేసేది లేదంటూ చెరువుల కుంటలు ఎఫ్ టి ఎల్ లో బఫర్ జోన్ లో కబ్జా చేస్తూ అమాయక ప్రజలకు అంటగడుతూ డబ్బులు దండుకుంటున్నారు. ఈ మాఫియాకు అడ్డుకట్ట వేయాలి ప్రజలు ఆరోపణ. దుండిగల్ గండి మైసమ్మ మండల పరిధిలో అంతరించిపోతున్న చెరువులు కుంటలో కట్టుగాలువలు నేటి యువతరానికి కుంటలు చెరువుల ఫోటోలు మ్యూజియంలో చూడవలసినదే నా.? వివరాల్లోకి వెళ్తే బౌరంపేట సర్వే నంబర్ 166/19 లో క్యాన్ని నిర్మాణ సంస్థ క్యాన్ని అరవిందం పేరుతో 3 ఎకరాల 5 గుంటలలో జి ప్లస్ 9 అంతస్తులతో 3 టవర్లు నిర్మిస్తుంది ఇంతవరకు బాగానే ఉన్నా సదరు నిర్మాణ సంస్థ దుండిగల్ నుండి బౌరంపేట పెద్ద చెరువు కు అనుసంధానంగా ఉన్న నేరోల్లా వాగును పూడ్చివేసి అక్రమనిర్మాణాలు నిర్మిస్తున్నట్లు అక్రమనిర్మాణాలపై స్థానిక రైతులు ఫిర్యాదు చేయడంతో రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు అప్పటి తహసీల్దార్ టి సుచరిత ఆదేశాలతో ఇరిగేషన్ ఏఈ నిఖిత,ఆర్ ఐ భారతి, సర్వేయర్ సునీత తో కలిసి క్యాన్ని నిర్మాణ సంస్థ చేపడుతున్న నిర్మాణాలను పరిశీలించి అవి అక్రమనిర్మాణాలే అని తేల్చారు,అధికారుల నివేదికతో మేడ్చల్ జిల్లా సబ్ డివిజన్-3 ఇరిగేషన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పి.శ్రీనివాస్ జనవరి 20వతేది 2024 న అక్రమనిర్మాణాలను ఆపాలంటూ దుండిగల్ తహసీల్దార్ కు లేఖ రాశారు,లేఖ అందుకున్న రెవెన్యూ అధికారులు 4 నెలలు గడుస్తున్నా అక్రమనుర్మాణాలను ఆపకపోగా నోటీస్ ల పేరుతో పరోక్షంగా అక్రమనిర్మాణదారునికి సహకరిస్తున్నారన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి,కాసులకు కక్కుర్తి పడుతున్న హెచ్ఎండిఏ అధికారులు ఇరిగేషన్ ఎన్ఓసి లేకుండా సదరు నిర్మాణ సంస్థకు అనుమతులు జారీచేయడం పలు అనుమానాలకు తావిస్తుందని వినికిడి. విమర్శలకు చెరువులు,కుంటల కబ్జాలపై న్యాయస్థానాలు మొట్టికాయలు వేస్తున్న రెవెన్యూ,ఇరిగేషన్,హెచ్ఎండీఏ అధికారులకు కనువిప్పు కలగడంలేదు అని విమర్శిస్తున్న ప్రజలు..అక్రమ నిర్మాణాలు పూర్తి అయితే వ్యవసాయ పొలాలు నీట మునుగుతాయి అంటూ రైతులు ఆందోళన చెందుతున్నారు ఏది ఏమైనా అధికారులు స్వచ్ఛందంగా. పరిశీలన చేసి నిర్మాణాలపై చర్యలు తీసుకొని రైతుల సమస్యలను పట్టించుకోవాలని రైతులు వేడుకుంటున్నారు..

## కనకవల్లి వస్త్రాలయాన్ని ప్రారంభించిన మంత్రి తుమ్మల



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరం కస్బా బజార్ నందు దక్షిరాజు అంజి రాజు మరియు రామరాజు ల యజమాన్యంలో శ్రీ కనకవల్లి నూతన వస్త్రాల షోరూం ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఖమ్మం జిల్లా వాసులకు ఆధునిక మోడల్స్ డిజైన్స్ లలో వస్త్రాలు అంధించి మంచి వ్యాపారం ఆభివృద్ధి కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాధు రమేష్ రెడ్డి చావా నారాయణరావు ఎలగోండ స్వామి తదితురులు పాల్గోన్నారు.

## కత్తి రవీందర్ రెడ్డిని సన్మానించిన టి పి సి సి సోషల్ మీడియా కోఆర్డినేటర్లు



**నాంపల్లి,అక్షిత న్యూస్:**

మండల కేంద్రంలో ఒంటెద్దు గూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి నివాసంలో టిపిసిసి మండల అధ్యక్షుడు కుమార్ ఆధ్వర్యంలో జరిగిన వివిధ గ్రామాల నూతనంగా ఎన్నికైన సోషల్ మీడియా విలేజ్ కో అర్టినర్ల ముఖ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కత్తి రవీందర్ రెడ్డి పాల్గొని ఆయన మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన ప్రతి ఒక్క విలేజ్ సోషల్ మీడియా కో అర్టినర్లకు శుభాకాంక్షలు తెలిపారు. సోషల్ మీడియాలో కాకుండా రానున్న ఎన్నికలలో సర్పంచ్ వార్డు మెంబర్ జడ్పిటిసి లకు పోటీ చేయాలని అన్నారు. మీ ప్రతి ఒక్క గ్రామంలో ఉన్న సర్పంచ్ తో మీరు సమానం అని ప్రతి ఒక్కరూ తమ తమ బాధ్యతలకు న్యాయం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల టీపీసీసీ సోషల్ మీడియా కో అర్టినర్లు పాల్గొన్నారు.

## హైదరాబాద్ నగరం భిన్న సంస్కృతులకు నిలయం :ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే...





**మేడ్చల్, అక్షిత బ్యూరో:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం125 గాజుల రామారం డివిజన్ చంద్రగిరి నగర్ లో మైనారిటీ నాయకులు ఇబ్రహీం ఖాన్ అధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద కార్పొరేటర్ రావుల శేషగిరి హజరయ్యారు. ఈ సందర్భంగా. ఎమ్మెల్యే కేపీ. వివేకానంద మాట్లాడుతూ హైదరాబాద్ మహానగరం విభిన్న సంస్కృతులు, సంప్రదాయాలకు నిలయమని అన్నారు. ముస్లిం సోదరులు అత్యంత పవిత్రంగా నెల రోజులపాటు ఉపవాస దీక్షలు నిర్వహిస్తూ ఆ అల్లాను కొలుస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన మైనారిటీ సోదరులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## రాజకీయాలు ఒక నాటకం.. ఎమ్మెల్యే బిఎల్ఆర్

**జాతీయ నాటకొత్సవంలో బహుమతులు అందజేసిన బిఎల్ఆర్, మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి**








**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

కళాకారులకు నా వంతుగా సహాయ సహకారాలను ఎల్లప్పుడూ అందజేస్తానని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. జాతీయ స్థాయి నందిని నాటకొత్సవాల ముగింపు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డితో కలిసి ప్రధమ ఉత్తమ సాంఘిక నాటకం నాన్న నేను వచ్చేస్తా, మాధవవర్మ పద్య నాటకానికి ప్రధమ బహుమతుల ప్రదానం చేసిన అనంతరం కళాభారతి సమస్యలను సాధ్యమైనంత త్వరలో పరిష్కారం చేస్తానన్నారు. కళాకారులకు అవార్డులను అందజేయడం సన్మానించడం తో ధన్యునిగా భావిస్తున్నానన్నారు. మినీ రవీంద్ర భారతిని ప్రారంభించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. కొన్ని కొన్ని సమస్యలు అవి వ్యక్తిగతంగా కావచ్చు సమాజపరంగా కావచ్చు వాటి పరిష్కారానికి నాటకాల ద్వారా పరిష్కారం లభిస్తుందని అభిప్రాయమన్నారు. నాకు కూడా కలలపై కొంత అవగాహన ఉన్నదన్నారు. నాటకాలు సమాజ సంస్కర్ణకు దోహద పడాలని మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి అన్నారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నేటి సినిమాలు, టివి సీరియల్స్, సెల్ ఫోన్లు యువతను పెడదోవ పట్టిస్తున్నాయని వీధి నాటకాల్తో వారిలో మార్పు తీసుకు రావాలన్నారు. రవీంద్రభారతి నిర్మాణానికి అనేక కష్టనష్టాలు ఎదుర్కొన్నామని ఆయన అన్నారు. కార్యక్రమంలో మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం వ్యవస్థాపక అధ్యక్షులు తడకమళ్ళ రామచంద్రరావు, అధ్యక్ష, కార్యదర్శులు బి.భుజంగరావు, పులి కృష్ణమూర్తిశర్మ, గ్యార సాయిలు, కోశాధికారి పుల్లాభట్ల లక్ష్మీనారాయణ శర్మ, చంద్రశేఖర్రావు జానకిరామ శర్మ, ఎండీ. ఇనాయతుల్లా, దుర్గి శ్రీనివాస్ శర్మ, పరిమి రామావతారం మామిడాల ఉపేందర్, బాబురావు, బాపనయ్య, రాఘవయ్య, పయ్యావుల శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హామ్యా నాయక్



**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మండలంలోని పెర్కవేడు గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు బొమ్మెర రంజిత్ శ్రీలేఖల వివాహం గురువారం రోజు పర్వతగిరి లో జరగగా వివాహ మహోత్సవానికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్యా నాయక్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు తీగల సాయిలు, మండల సోషల్ మీడియా కన్వీనర్ బండి రాజేంద్రప్రసాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి కుమార్ గడ్డం సుధాకర్ మెనేని పాపారావు డైరెక్టర్ రవి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### షకీల్ కుమారుడు సాహిల్‌కు హైకోర్టులో ఊరట

హైదరాబాద్, : బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడు సాహిల్‌కు హైకోర్టులో కాస్త ఊరట కలిగింది. ప్రజాభవన్ వద్ద బారికేడ్లను ఢీ కొట్టి పారిపోయిన కేసులో సాహిల్‌కు పోలీసులు లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు. నోటీసులు రద్దు చేయాలని సాహిల్ హైకోర్టులో పిటిషన్ వేశారు. నోటీసులు రద్దు చేస్తే భారతదేశానికి వచ్చి విచారణకు సహకరిస్తానని సాహిల్ స్పష్టం చేశారు. సాహిల్ అభ్యర్థనను హైకోర్టు ధర్మాసనం పరిగణలోకి తీసుకుంది.

## బీఆర్ఎస్ వాళ్ళు సిగ్గులేకుండా మాట్లాడుతున్నారు

**-అన్ని శాఖలను అధ:పాతాళానికి తొక్కారు**

**-అప్పులను తీర్చుతూ సంక్షేమంను అందిస్తున్నాం**

**-దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తుంది.**

**-తుక్కుగూడకు లక్షలాదిగా తరలిరావాలి**

**-మంత్రి తుమ్మల**

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

పది సంవత్సరాల కాలంలో రైతు రుణమాఫీ చేయకుండా బీఆర్ఎస్ వాళ్ళు ఇప్పుడు వచ్చి సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని రాష్ట్ర వ్యవసాయ. మార్కెటింగ్ సహకార చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ధజమెత్తారు. గురువారం వీడియోస్ కాలనీలో ఉన్న తన క్యాంపు పక్కన షెడ్ లో నిర్వహించిన ఖమ్మం నియోజకవర్గ ముఖ్య నాయకుల కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అవినీతి కబ్జాలతో పోలీసులతో తిరిగి అధికారంలోకి వస్తామన్న దురుద్దేశ్యంతో అధికారమదంతో కార్యకర్తలను ప్రజలను హింసించి భయపెట్టారు. కానీ మీ శక్తిసామర్థ్యాల ముందు పట్టుదల ముందు వారి ఆశలు పటాపంచలు అయ్యాయని అన్నారు. సోనియాగాంధీ ఇచ్చిన 6 గ్యారెంటీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వస్తున్నామని అన్నారు. వాళ్ళు చేసిన అప్పులు దానికి వడ్డీలు కట్టడానికే సరిపోతుందని అయినా హామీలను అమలు చేస్తున్నామని అన్నారు. మా 120 రోజుల పాలనను చూసిదేశమంతా తెలంగాణ వైపు చూస్తుందన్నారు. అందుకని మనం ఇచ్చిన గ్యారెంటీలనే దేశమంతా అమలు చేసేందుకు రాహుల్ గాంధీ ఖర్గే ప్రియాంకా గాంధీలు శనివారం తుక్కుగూడలోని రాజీవ్ ప్రాంగణానికి వస్తున్నారని అన్నారు. మీరు మాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజలకు ఎటువంటి కష్టం రాకుండా పరిపాలనను అందిస్తామన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన అవకతవకలను సరిదిద్దుకుంటూనే సంక్షేమపాలనను అందిస్తామన్నారు. అన్నీచోట్ల పంటలు కోతకు వచ్చాయని ఖమ్మం జిల్లాలో నీరులేక పంట ఎక్కడా ఎండిపోలేద న్నారు. భూగర్భజలాలపైనే రైతులు ఆధారపడుతున్నారని ఒక్క సెకన్ కూడా కరెంట్ పోకుండా రోజుకు రూ.50 కోట్లు ఖర్చుపెట్టి రాష్ట్రంలో కరెంట్ ఇస్తున్నామన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లకోసం బీఆర్ఎస్ వాళ్ళు నీళ్ళ రాజకీయం చేస్తున్నారన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బుద్ధిచెపితే అది సరిపోలేదని పార్లమెంట్ ఎన్నికల్లో పోటీకి వస్తున్నారని మంత్రి ఎద్దేవ చేశారు. ఒక్క సీటు కూడా మీకు రానివ్వమని బీఆర్ఎస్ నేతలకు మంత్రి తుమ్మల సవాల్ విసిరారు. రాష్ట్ర వ్యవసాయ. మార్కెటింగ్ సహకార చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ తుక్కుగూడ జనజాతర సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గాప్రసాద్ గిడ్డంగుల సంస్థ చైర్మెన్ రాయల నాగేశ్వరరావు మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జావీద్ జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకురాలు దొబ్బల సౌజన్య కార్పొరేటర్లు లకావత్ సైదులు మలీదు వెంకటేశ్వర్లు దుద్దుకూరి వెంకటేశ్వర్లు రాపర్తి శరత్ సాధు రమేష్ రెడ్డి మిక్కిలినేని నరేందర్ ముస్తఫా మల్లీ జగన్ మలీదు వెంకటేశ్వర్లు గజ్జల లక్ష్మి పాకాలపాటి విజయనిర్మల లకావత్ సైదులు ఆళ్ళ నిరీషారెడ్డి కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

## సీఎంఆర్ లక్ష్యాలను త్వరితగతిన పూర్తిచేయాలి...!



వార్త 4లో




www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

# తెలంగాణ దిక్సూచి

శుక్రవారం, 5 ఏప్రిల్ 2024 పేజీలు : 8


# రాజకీయ ప్రకటనలకు ఎంసిఎంసి అనుమతి తప్పనిసరి

## కలెక్టర్ హరి చందన





**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

లోక సభ ఎన్నికల సందర్బంగా మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ(ఎంసిఎంసి) ద్వారా నిర్దేశించిన సమయంలో రాజకీయ ప్రకటన లకు అనుమతులను ఇవ్వాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన అన్నారు. అంతేకాక ఎన్నికల సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియాకు అందించాలని ఆదేశించారు. లోకసభ ఎన్నికల సందర్బంగా జిల్లా కలె క్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎం సి ఎంసి మరియు మీడియా కేంద్రాన్ని గురువారం ఆమె ఆకస్మిఖంగా తనిఖీ చేశా రు. ఎంసిఎంసి ద్వారా నిర్వహించే పెయిడ్ ...మిగతా 2లో



## రాష్ట్ర స్థాయి జిజ్ఞాస పోటీలలో కెఎన్ఎమ్ విద్యార్థులు

వార్త 8లో



## మల్లికార్జున స్వీట్స్ బేకరీని ప్రారంభించిన రంగన్న

వార్త 8లో

## మెరుగైన వైద్యం అందించండి... మాజీ ఎమ్మెల్యే నరేందర్

**వరంగల్, అక్షిత బ్యూరో:**

21వ డివిజన్ బిఆర్ఎస్ ముఖ్య నాయకురాలు నూనె లీలావతి భర్త ఆనారోగ్య కారణంగా చక్రవర్తి ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న సందర్బంగా ఆసుపత్రి వెళ్లి పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరిన మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



## ముఖ్యమంత్రి సమక్షంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరిన స్టేషన్ ఘనపూర్ బీఆర్ఎస్ నాయకులు





## జన జాతరకు తరలిరండి

### జిల్లా మహిళ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పత్తిపాటి స్వరాజ్యలక్ష్మి

వార్త 2లో



## బచ్చన్నపేటలో బి ఆర్ ఎస్ పార్టీకి షాక్...

వార్త 8లో

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బీఆర్ఎస్ నాయకులు

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**



మండలంలోని పేర్కవేడు గ్రామంలో కుల్ల నిఖిల్ కుమార్- నిషిత , చిన్నాల గంగరాజు యాదవ్- గౌతమిల వివాహ మహోత్సవాలు గురువారం రోజు జరుగగా ఆయా కార్యక్రమాలలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో చిన్నాల రాజబాబు, గుగులోత్ జాజు నాయక్ ,భాష బోయిన సుధాకర్, దొనగాని అశోక్ , నిమ్మల కుమార్ యాదవ్ సుతారి నాగన్న, గడ్డం రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను కాంగ్రెస్ దగా చేసింది

## -ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

బీఆర్ యస్ పార్టీ ఎంపీ అభ్యర్థుల గెలుపుతోనే తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మేలు జరుగుతుందని ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు తెలిపారు. గురువారం నాడు అశ్వారావుపేట లో మండల బీ.ఆర్.యస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో జరిగిన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ లోక్ సభ సమావేశాల్లో తెలంగాణ ప్రజల హక్కుల కోసం పోరాటం చేసింది బీఆర్ యస్ పార్టీ ఎంపీలే అన్నారు.రాష్ట్రం లో బీజేపీ, కాంగ్రెస్ నుండి గెలిచిన ఎంపీలు ఏ రోజు కూడా తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన నిధులు ప్రాజెక్టుల కోసం పార్లమెంట్ లో మాట్లాడలేదని అలాంటి పార్టీలకు ఈ ఎన్నికల్లో ప్రజలు ఓటు తో తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ వాళ్లు చెప్పిన మాయ మాటలు, మోసపు మాటలు ప్రజలు నమ్మి ఏదో చేస్తారు అని కాంగ్రెస్ కి ప్రజలు ఓట్లు వేశారు గెలిచిన తరువాత ప్రజలను ఆరు గ్యారెంటీలు అమలు చేయకుండా కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని విమర్శించారు. గత వారం రోజులు గా నేను ఉమ్మడి జిల్లాలో తిరుగుతున్న చాలా ప్రాంతాల్లో వరి ,మొక్క జొన్న పంటలు సాగునీరు అందక ఎండిపోయి రైతులు పెద్ద ఎత్తున నష్టపోయారు అంతే కాకుండా కనీసం తాగడానికి కూడా నీరు లేని పరిస్థితి కొన్ని ప్రాంతాల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తం గా ఉందన్నారు. సుమారు గా 15 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. కాంగ్రెస్ వంద రోజుల పాలనలోనే రైతులు సహా అన్ని వర్గాల వారు ఇబ్బందులు పడే పరిస్థితి వచ్చిందన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని, తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ముందుండేది అన్నారు. తెలంగాణ రాష్ట్రం లో కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలు భారత దేశం లోనే మరే రాష్ట్రం లో లేవన్నారు. బీ.ఆర్.యస్ ప్రభుత్వ పథకాలు ప్రతి గడపకు అందాయన్నారు. పార్లమెంట్ సాక్షిగా నేను కేంద్రాన్ని దేశం లో ఇంటింటికీ మంచినీరు ఇచ్చే రాష్ట్రం ఏది అని అడిగిన ప్రశ్నకు వారి తెలంగాణ రాష్ట్రం మాత్రమే ఇంటింటికి మంచి నీరు సరపరా చేస్తుందని తెలిపారని ఆది కేసీఆర్ వల్లే సాధ్యమైందన్నారు. అత్యధికంగా వరి ధాన్యం పండించిన రాష్ట్రం కూడా తెలంగాణ మాత్రమే అన్నారు. వ్యవసాయ రంగం లో పంట వేసిన దగ్గర నుండి పంట వచ్చే వరుకు ఏం కావాలో ఇచ్చి రైతన్నలకు అండగా నిలిచిన ఏకైక నాయకుడు కేసీఆర్ అన్నారు. అలానే బడుగు బలహీన వర్గాల గురించి కూడా ఆలోచించి ఎన్నో సంక్షేమ పథకాలు అందించారని తెలిపారు. కేసీఆర్ పాలన పదేళ్ల లో మనం చేసిన అభివృద్ధి పనులు, ఇచ్చిన సంక్షేమ పథకాలను ప్రజలకు ఇంటింటికి పార్టీ నాయకులు వెళ్లి వివరించాలని, అలానే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన తరువాత వారు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిన విధానం ప్రజలకు తెలియజేయాలని పిలుపునిచ్చారు. బీ.ఆర్.యస్ పార్టీని ఓడించి తప్పు చేశామనే భావన ప్రజల్లో వినిపిస్తుందని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గతం లో ఒక్క నేషనల్ హైవే కూడా ఉండేది కాదని నేను మొదటి సారి ఎంపీగా గెలిచిన తరువాత కేంద్రం పై పోరాడి జిల్లాలో ఉన్న రోడ్లను నేషనల్ హైవేలగా మార్చడం జరిగిందన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశం తో జిల్లాకు హైవే రోడ్లు కావాలని ,రైల్వే లైన్లు కావాలని కేంద్రం పై పోరాడి తీసుకురావడం జరిగిందని, అలానే భద్రాచలం నుండి కొవ్వూరు వరుకు రైల్వే లైన్ కోసం 120కి పైగా లేఖలు రాయడం తో పాటుగా కేంద్ర మంత్రులను కలసి మంజూరు చేపించడం జరిగిందని గుర్తు చేశారు. అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలు గత లోక్ సభ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ ఇచ్చారని మరోసారి ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని ప్రజలను ఆయన కోరారు.ఈ సమావేశం లో మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరరావు తాటి వెంకటేశ్వర్లు ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి జడ్పిటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి వైస్ ఎంపీపీ ఫణీంద్ర, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి ప్రకాశరావు జడ్పిటిసి ములకలపల్లి సున్నం నాగమణి దిశ కమిటీ సభ్యులు గారపాటి సూర్యనారాయణ వగ్గేల పూజ బీఆర్ఎస్ పార్టీ కార్యదర్శి వెంకన్న బాబు టౌన్ పార్టీ అధ్యక్షులు సంపూర్ణ, సీనియర్ నాయకులు రమణారావు కాసాని చంద్రమోహన్ మాజీ సర్పంచ్ రాజశేఖర్ జ్యోష్టన మాజీ జడ్పిటిసి అంకిత మల్లికార్జునరావు మాజీ ఎంపీటీసీ మారుతి లలిత మాజీ ఎంపీటీసీ వగ్గేల అనుసూర్య చిప్పనపల్లి శ్రీను సోమాని శ్రీను మోహన్ ఆరేపల్లి గోవింద్ రమేష్ శివ వెంకట్ సహ పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# రాజకీయ ప్రకటనలకు ఎంసిఎంసి అనుమతి తప్పనిసరి






(మొదటి పేజీ తరువాయి)

న్యూస్,రాజకీయ ప్రకటనల ముందస్తు అనుమతి,సోషల్ మీడియా, తదితర అంశాలను సమీక్షించడమే కాకుండా ఇం దుకు సంబంధించిన అన్ని ఫైళ్లు,రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఎప్పటికపుడు చురుకుగా ఉంటూ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా లో వచ్చే పెయిడ్ న్యూస్, ప్రకటనలు పరిశీలించాలని, అనుమతులు సకాలం లో ఇవ్వాలని సమాచార శాఖ ఏ డి (డిపిఆర్ ఓ) వెంకటేశ్వర్లు ను ఆదేశించారు. ఈ సందర్భంగా ఏ డి యు.వెంకటేశ్వర్లు ఎమ్ సి ఎం సి కార్యకలా పాలను జిల్లా కలెక్టర్ కు వివరించారు.ఎం సి ఎం సి,డిపిఆర్ ఓ కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# జన జాతరకు తరలిరండి

## జిల్లా మహిళ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పత్తిపాటి స్వరాజ్యలక్ష్మి

**వేములపల్లి, అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ తుక్కుగూడలో ఈనెల 6 న నిర్వహించనున్న జనజాతర మహాసభకు జిల్లాల నుండి మహిళా, యువజన ఎన్ఎస్ యుఐ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చివిజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ మహిళావిభాగం ఉపాధ్యక్షురాలు పత్తిపాటి స్వరాజ్యలక్ష్మి కోరారు. గురువారం స్థానికంగా ఆమె మాట్లాడుతూ జనజాతర సభకు ఏఐ సిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, యువనేతలు రాహుల్ గాంధీ, ప్రి యాంక గాంధీ వస్తున్నందున మహా సభకు పార్టీ నాయకులు , కార్యకర్తలు అన్ని వర్గాల ప్రజలు లక్షలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఐదు గ్యారంటీలు ఇప్పటికే అమలు చేశామని,మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఆరోగ్యశ్రీ ద్వారా 10 లక్షల రూపాయల తో వైద్యం అందజేయడం ,500 కు సిలిండర్ 200 యూనిట్ల లోపు కరెంటు బిల్లు ఫ్రీ ఇస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.రాష్ట్రంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నట్లు వివరించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఆమె కోరారు.

# స్వచ్ఛమైన తాగునీటిని సరఫరా చేయాలి

**వేసవిలో ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడకుండా చూడాలి**

**ప్రతి నీటి వనరును శుభ్రం చేయడంతో పాటు, క్లోరినేషన్ చేయాలి**

**పురోగతిలో ఉన్న తాగునీటి పనులన్నింటిని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి**

**జిల్లా తాగునీటి సరఫరా ప్రత్యేక అధికారిణి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్**



**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

నల్గొండ జిల్లాలోని ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడకుండా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీటిని సరఫరా చేయాలని నల్గొండ జిల్లా తాగు నీటి సరఫరా ప్రత్యేక అధికారిని, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ అనితా రామచంద్రన్ ఆదేశించారు.గురువారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవన్లో జిల్లాలోని గ్రామీణ పట్టణ, ప్రాంతాలలో తగు నీటి సరఫరా పై మిషన్ భగీరథ, మున్సిపల్, ఇంజనీరింగ్, ఎంపీడీవో అధికారులతో సమీక్ష నిర్వహించారు. వేసవిలో ప్రజలు ఇబ్బంది పడకుండా ప్రతి ఇంటికి మిషన్ భగీరథ తాగునీరు వెళ్లాలని ,ఇంజనీరింగ్ అధికా రులు, ఎం పి ఓ, ఎంపీడీవోలు క్షేత్రస్థా యిలో గ్రామాలలో పర్యటించి తాగునీటి సమస్యలు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఎక్కడైనా తాగినీటి సమస్య ఉత్పన్నమైతే తక్షణమే పరిష్కరించాలని అన్నారు. ముఖ్యంగా అన్ని తాగు నీటి నీటి వనరులను శుభ్రం చేయించడంతోపాటు, తప్పనిసరిగా క్లోరినేషన్ చేయాలని చెప్పారు. టాంకులు క్లోరినేట్ చేయాలని అన్నారు. అలాగే ఎక్కడైనా ట్యాంకర్లతో నీరు సరఫరా చేస్తున్నట్లు ఉంటే శుభ్రంగా ఉన్న వాటిని వినియోగించాలని ఆదేశిం చారు. మండలాల ప్రత్యేక అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు పురోగతిలో ఉన్న తాగునీటి పనులన్నింటిని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, గ్రామాల వారిగా పనులను సమీక్షించాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారిని ఆయా నీటి శుద్ధి కేంద్రాలు, మండలాలు, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లవారీగా సమీక్ష నిర్వహించారు. తాగునీటికీ సమస్య రాకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవాలని, ఒకవేళ ఎక్కడైనా తాగునీటి సమస్యలు వస్తే తక్షణమే పరిష్కరించే విధంగా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని అన్నారు. తాగునీటి పనుల పూర్తికి గాను అందుబాటులో ఉన్న 15 ఫైనాన్స్, గ్రామపంచాయతీ, ఇతర నిధులను వినియోగించుకోవాలని చెప్పారు. ముందుగా జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన జిల్లాలో తాగునీటి సరఫరా పరిస్థితిపై వివరాలను అందజేశారు. జిల్లాలో 884 రెవెన్యూ గ్రామాలు, 1744 హాబిటేషన్లో తాగునీటిని సరఫరా చేస్తున్నామని ,మూడు లక్షల 78,000 ఇండ్లకు తాగునీటి సరఫరా చేస్తుండగా, పట్టణ ప్రాంతంలో ప్రతిరోజు 68 ఎం ఎల్ డి నీటిని సరఫరా చేస్తున్నామని తెలిపారు. నల్గొండ పట్టణానికి సంబంధించి ఉదయ సముద్రంలో సరిపోయినంత తాగునీరు ఉందని చెప్పారు. ఇటీవలే అన్ని బోర్లను ఫ్లషింగ్ చేయించడం జరిగిందని, మిషన్ భగీరథ తాగునీటిని ప్రజలు కేవలం తాగేందుకు మాత్రమే వినియోగించాలని, ఇతరత్రా అవసరాలకు వినియోగించవద్దని ఈ సందర్భంగా ఆమె కోరారు. మండలాలలో ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరు, ఎంపీఓ, ఎంపీడీవోలు ప్రతిరోజు గ్రామాలలో క్షేత్రస్థాయికి వెళ్లి తాగునీటిని పర్యవేక్షించాలని, ఎక్కడైనా సమస్య వస్తే తక్షణమే సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. ఇట్రా ద్వారా ప్రతి చివరి ఇంటికి తాగునీరు అందే విధంగా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. అలాగే ప్రతి నీటి ట్యాంకును శుభ్రం చేయడమే కాకుండా క్లోరినేషన్ చేయాల్సిన బాధ్యత క్షేత్రస్థాయి అధికారుల దేనని, ఇందుకుగాను రెగ్యులర్ గా ట్యాంకులు పరిశుభ్రం చేసే షెడ్యూల్ ను ఆయా తాగునీటి ట్యాంకుల వద్ద ప్రచురించాలని అన్నారు. అన్ని గ్రామపంచాయతీలు ,మున్సిపాలిటీలలో మూగ జీవాల కోసం నీటి తోటలు ఏర్పాటు చేయాలని, ఈ సందర్భంగా ఆమె ఆదేశించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టీ పూర్ణచందర్, ఆర్ ఆర్డబ్ల్యూఎస్ఎస్ ఈ వెంకటేశ్వర్లు, డిఆర్డిఓ నాగిరెడ్డి, డిపిఓ మురళీ జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు ఇంజనీరింగ్ అధికారులు,ఎం పి డి వోలు, ఈ సమావేశానికి హాజరయ్యారు.



## పేద ప్రజల విముక్తి కోసం పోరాడిన నేత సునీత చోప్రా



**చేర్యాల,ఏప్రిల్ 04 అక్షిత ప్రతినిధి:**

పేద ప్రజల అభివృద్ధి కోసం కష్టాల నుండి పేదలని విముక్తి చేయడానికి పోరాడిన మహానేత అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ సహాయ కార్యదర్శి సునీత్ చోప్రా అని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా కార్యదర్శి రాళ్ల బండి శశిధర్ అన్నారు. గురువారం సునీత చోప్రా రెండవ వర్ధంతి సందర్భంగా సంఘం చేర్యాల పట్టణ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి జిల్లా కార్యదర్శి రాళ్ల బండి శశిధర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శశిధర్ మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమ పోరాట స్ఫూర్తితో దేశభక్తియుత పోరాటాలు నిర్మించి వ్యవసాయ రంగంలో కీలక పాత్ర పోషిస్తూ దేశానికి అన్నం పెడుతున్న గ్రామీణ పేదలను,వ్యవసాయ కూలీలను స్వాతంత్రం వచ్చినప్పటినుండి ఇప్పటివరకు పాలకులు విస్మరించారని ఫలితంగా కటిక పేదరికంలో మగ్గుతూ కనీస కూలి కూడా నోచుకోకుండా అలమటిస్తున్న పేదల విముక్తి కోసం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్మించిన గొప్ప నాయకుడు సునిత్ చోప్రా అన్నారు. సునీల్ చోప్రా ఆశయాల కనుగుణంగా వ్యవసాయ కార్మికుల సమస్యలపై రానున్న రోజుల్లో బలమైన పోరాటాలు నిర్మిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొంగరి వెంకట మావో, సందబోయిన ఎల్లయ్య, నాయకులు గొర్రె శ్రీనివాస్, మల్కనీ ఎల్లయ్య, దర్శనం రమేష్, రాళ్ల బండి చందు పాల్గొన్నారు.

## మానవత్వం చాటిన దనసరి సూర్య

**ములుగు, అక్షిత ప్రతినిధి :**



ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తూ రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని హాస్పిటల్ కి తీసుకువెళ్ళి మంత్రి సీతక్క తనయుడు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ ధనసరి సూర్య మానవత్వం చాటుకున్నారు.గురువారం మంగపేట మండలం, మల్లూరు గ్రామంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో జరిగిన వివాహ మహోత్సవానికి హాజరై తిరిగి వస్తున్న సమయంలో బోర్ నర్సాపూర్ గ్రామానికి చెందిన ఎండీ అజ్జు భర్త అజ్మద్ కి బైక్ యాక్సిడెంట్ జరిగింది. ప్రమాదం లో గాయపడిన వారిని వెంటనే తన కారు లో మంగపేటలోని ప్రాథమిక హాస్పిటల్ లో తీసుకువెళ్ళి దగ్గర ఉండి చికిత్స చేయించారు.దీంతో మండల ప్రజలు,అభిమానులు సూర్య కి కృతజ్ఞతలు తెలిపారు.



# కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు కరువు

## త్రాగునీరు లేక ఇబ్బంది పడుతున్న రైతన్న

## చెరువుపల్లి పిఎసిఎస్ కొనుగోలు కేంద్రంలో జరుగుతున్న విధులు ఎక్కడ..?







**అక్షిత న్యూస్ మాడుగులపల్లి:**

తిప్పర్తి పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రం మాడుగుల పల్లి మండలంలో చెరువుపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సరియైన వసతులు లేకపోవడంతో రైతులు ఇబ్బందులు తీవ్ర ఎదుర్కొంటున్నారు. గత మూడు రోజుల క్రింద ఐకెపి సెంటర్ ప్రారంభించారు కానీ కనీస వసతులు అమలు చేయడం మరిచారు

ప్రధానంగా అకాల వర్షాలు కురిసిన సమయంలో కేంద్రాల వద్ద టార్పాలిన్‌లు లేకపోవడం, . నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సహకార సంఘాలు వ్యవసాయ, మార్కెటింగ్ కమిటీలు టార్పాలిన్‌లను రైతులకు అందుబాటులో ఉంచాలి. అకాల వర్షాలు కురిసినప్పుడు కొనుగోలు కేంద్రాల్లో నిల్వ చేసిన ధాన్యం తడవకుండా కాపాడడానికి టార్పాలిన్‌లు అందించాల్సి ఉన్నా అది ఎక్కడా అమలు కావడం లేదు. ధాన్యం కొనుగొళ్లతో రూ.లక్షల్లో కమీషన్‌లు పొందుతున్న సహకార సంఘం నామ్‌కే వాస్తేగా పాతవి, చిరిగిపోయిన టార్పాలిన్‌లను ఉంచి చేతులు దులుపుకుంటున్నారు. కొన్నిచోట్ల ఆర్థిక భారం సాకుతో రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద కనీసం తాగడానికి మంచి నీరు, ఉండడానికి నీడ సౌకర్యం కూడా కల్పించడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. ప్యాడీ క్లీనర్, తేమ శాతం యంత్రాలు కూడా సరిపడా లేకపోవడంతో కొనుగోళ్లలో జాప్యం నెలకొంటుందని రైతులు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఐకెపి సెంటర్లో వస్తువు కలిపి ఇయ్యాలని రైతులు కోరుకుంటున్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన లింగాల గణపురం జడ్పీటీసీ యువజన నాయకులు గుడి వంశీధర్ రెడ్డి .....



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

గురువారం రోజు జనగామ జిల్లా లింగాల గణపురం జడ్పీటిసి హైదరాబాద్ లో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో మాజీ ఉప ముఖ్యమంత్రి శాసనసభ్యులు కడియం శ్రీహరి ఆధ్వర్యంలో జనగామ జిల్లా లింగాల గణపురం మండల జడ్పీటీసీ బీఆర్ఎస్ యువజన నాయకులు గుడి వంశీధర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. సీఎం రేవంత్ రెడ్డి గారి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు... హైదరాబాద్‌లోని సీఎం రేవంత్ రెడ్డి ఇంటికి చేరుకున్న శాసనసభ్యులు కడియం శ్రీహరి , జడ్పీటీసీ బీఆర్ఎస్ యువజన నాయకులు గుడి వంశీధర్ రెడ్డి , సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు....

# అనాధాశ్రమం లో నిత్యావసరాలు పంపిణీ చేసిన సామాజిక సేవ సంస్థ

**వరంగల్, అక్షిత బ్యూరో:**

సామాజిక సేవ సంస్థ ఆధ్వర్యంలో స్వర్గీయులు బోదాసు మోహన్





జ్ఞాపకార్థంగా 6, నెలల మాశికం సందర్భంగా బోదాసు నవతా సహాయ సహకారంతో ఒక రైస్ బ్యాగ్, నూనె పాకెట్స్ పిండి పదార్థాలు దేశాయిపేట లోని బాలుర ఆశ్రమం లో అనాధ పిల్లలకు అందించారు. ఈ కార్యక్రమంలో సామాజిక సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడిగా ఆముదాల రంజిత్ రెడ్డి

**చేర్యాల,ఏప్రిల్ 04 అక్షిత ప్రతినిధి:**

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా ఐదో మహాసభలో సిద్దిపేట పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో జరిగిన జిల్లా మహాసభలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు నూతన కమిటీ నీ ప్రకటించారు. ఈ కమిటీలో ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడిగా ఆముదాల రంజిత్ రెడ్డి ఎన్నికయ్యారు. అలాగే చేర్యాల మండలం నుండి జిల్లా కమిటీ సభ్యులుగా అత్తినే హారిక పూర్వ రాకేష్ రెడ్డి, నాగపూర్ కిరణ్, సుద్దాల భాస్కర్, తాడూరి భరత్ కుమార్, గొల్ల సంజు



యాదవులు ఎన్నికయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలో అనేక విద్యారంగ సమస్యలు ఉన్నాయని, వారు తెలిపారు చేర్యాల డివిజన్ కేంద్రంలో ప్రభుత్వ పిజి కళాశాల ఏర్పాటు చేయాలని, నూతన మండలాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేయాలని,ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులను కల్పించాలని , గ్రామీణ ప్రాంతాలకు బస్సు సౌకర్యాలు కల్పించాలని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని పర్మిషన్ లేకుండా నడుపుతున్న పాఠశాలల కళాశాలలుపై చర్యలు తీసుకోవాలని వారు అన్నారు.

# ఆరూరి రమేష్ ను గెలిపించి మోడీకి బహుమతిగా ఇవ్వాలి

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మండలంలోని గట్టికల్లు గ్రామ బూత్ నంబర్ 183, 184లో బూత్ అధ్యక్షులు మెరుగు శీను ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఎన్నికల రాయపర్తి మండల కన్వీనర్ నూనె అనిల్ పాల్గొని మాట్లాడుతూ భారత దేశ ప్రజలు నరేంద్ర మోడీని మూడవసారి ప్రధానమంత్రిగా కోరుకుంటున్నారని రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ బిజెపి గెలుపు కోసం కృషి చేయాలని ప్రతి గడపకి బిజెపి కేంద్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను తీసుకెళ్లి వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్ ను గెలిపించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి బహుమతిగా అందించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నాల పాపయ్య చిన్నాల నారాయణ మెరుగు నరసయ్య బెల్లంకొండ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# వానాకాలం 2023-24 సీఎంఆర్ లక్ష్యాలను త్వరితగతిన పూర్తిచేయాలి...!

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

గురువారం నాడు, జిల్లాలోని ఓబులాకేశవపుర్ గ్రామంలోని మహాలక్ష్మి ఆగ్రో ఇండస్ట్రీస్, (బాయిల్డ్ రైస్ మిల్లు), ధాన్యమిత్ర రా రైస్ మిల్లులను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి పరిశీలిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వానాకాలం 2023-24కు సంబంధించి దిగుమతి అయిన ధాన్యం వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైస్ మిల్లర్లకు కేటాయించిన రోజూవారీ లక్ష్యాలను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే యాసంగి 2023-24కు సంబంధించిన సీఎంఆర్ ధాన్యం నిల్వ చేసేందుకు గాను గోదాముల్లో సరిపడా స్థలాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ( ఎఫ్ సి ఐ)కు సీఎంఆర్ బియ్యాన్ని తరలించే విధానాన్ని, గన్నీ బ్యాగుల గురించి ఆరా తీశారు.ఈ పరిశీలనలో ఆయన వెంట డీసీఎస్ఓ రోజా రాణి, డీఎం సీఎస్ ప్రసాద్, పాల్గొన్నారు.

# రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో.. ఘనంగా సన్మానం

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

సూర్యాపేట పట్టణంలో రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రెడ్డి సంక్షేమ భవనంలో నూతనంగా ఎన్నికైన బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా నూకల సుదర్శన్ రెడ్డి మరియు సబ్ ఇన్స్పెక్టర్ గా పదవి విరమణ పొందిన అలుగుబెల్లి జగన్మోహన్ రెడ్డి కి గురువారం సంఘ భవనంలో సన్మాన కార్యక్రమం రెడ్డి సంఘం తరపున ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నూకల సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైనందున హర్షం వ్యక్తం చేశారు. అలుగుబెల్లి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ 40 సంవత్సరాలు పోలీసు వివిధ శాఖలో పనిచేసి చిన్న స్థాయి నుండి సబ్ ఇన్స్పెక్టర్ గా పదవి విరమణ పొందాను ఓసి రెడ్డి కులం వారికి ప్రమోషన్లు కరువై నేను ఎస్సై గా పదవి విరమణ పొందే దౌర్భాగ్యస్థితి ఎదుర్కొన్నాను. ఇప్పటినుండి మా రెడ్డి కుల సంఘం శ్రేయస్సు కొరకై అహర్నిశలు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ



కార్యక్రమంలో అధ్యక్షులు గోదాల రంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి చిలుముల సునీల్ రెడ్డి, కొండపల్లి దిలీప్ రెడ్డి, దేవి రెడ్డి రవీందర్ రెడ్డి, తుమ్మ రామచంద్ర రెడ్డి( ఎల్ఐసి), దండ వెంకట్ రెడ్డి, కట్కూరి చంద్రారెడ్డి, నూకల రవీందర్ రెడ్డి, యాస లక్ష్మారెడ్డి, బోళ్ల సోమిరెడ్డి, సూరం అనిల్ రెడ్డి, చిలుమల సైదిరెడ్డి, వెన్న వెంకట్ రెడ్డి, పక్కిరు సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండ నయీమ్ నగర్ పెద్ద మోరీ కూల్చుతున్న వేళ ట్రాఫిక్ మళ్ళింపు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

సమస్త పౌరులకు ప్రయాణికులకు తెలియజయడం ఏమనగా, నయీంనగర్ పెద్ద మోరీని కూల్చే ముహూర్తం తేదీ 05-04-2024 నాడు అధికారులు కూల్చివేసేందుకు ఏర్పాట్లు చేశారు మరియు దీని స్థానంలో రూ. 8.5 కోట్లతో కొత్త బ్రిడ్జి నిర్మాణం చేయనున్నారు ఇందులో భాగంగానే (03) నెలలపాటు నయీం నగర్ రోడ్డు పై రాకపోకలు బంద్ కానున్నాయి. రోడ్డు ప్రయాణికులకు మరియు వాహనదారులకు ఎలాంటి ఇబ్బంది కలుగ కుండా తేదీ 05-04-2024 నుండి (03) నెలల పాటు రాకపోకలు బంద్ కానున్న నేపద్యంలో ఈ క్రింద తెలుపబడిన ట్రాఫిక్ నిబంధనలు తీసుకోనైనది. కరీంనగర్ నుండి ఖమ్మం, నర్సంపేట, వరంగల్ వైపుకు వెళ్లవలసిన భారీ వాహనాలు కేయుసి జంక్షన్ నుండి పెగడపల్లిడబ్బాల, పెద్దమ్మ గడ్డ, ఆటోనగర్, మీదుగా వెళ్ళవలెను. కరీంనగర్ నుండి వచ్చేటువంటి ఆర్టీసి బస్సులు కేయుసి జంక్షన్



నుండి పెగడపల్లిడబ్బాల, పెద్దమ్మ గడ్డ, ములుగు రోడ్డు జంక్షన్, అమృత జంక్షన్, హన్మకొండ చౌరస్తా మీదుగా బస్టాండ్ చేరుకోవలెను. ఖమ్మం నుండి కరీంనగర్ వైపు వెళ్లవలసిన భారీ వాహనాలు ఉరుసుగుట్ట, కడిపికొండ, మడికొండ, ఓఅర్అర్ మీదిగా వెళ్ళవలెను. వరంగల్, నర్సంపేట, వైపు నుండి కరీంనగర్ వైపుకు వెళ్లవలసిన భారీ వాహనాలు ఎంజీఎం ములుగు రోడ్డు జంక్షన్, పెద్దమ్మ గడ్డ, పెగడపల్లిడబ్బాల, కేయుసి జంక్షన్ మీదుగా వెళ్ళవలెను. హన్మకొండ నుండి కరీంనగర్ వైపు వెళ్ళు ఆర్టీసి బస్సులు హన్మకొండ చౌరస్తా, అమృత జంక్షన్, ములుగు రోడ్డు జంక్షన్, పెద్దమ్మ గడ్డ, పెగడపల్లిడబ్బాల, కేయుసి జంక్షన్ మీదిగా వెళ్ళవలెను. ఇందుమూలంగా సమస్త ప్రయాణికులకు తెలియ జేయునది ఏమనగా ఇట్టిది ప్రజల సేవార్థమై ఇచ్చినదిగా భావించి ప్రయాణికులకు అందరు ట్రాఫిక్ పోలీస్ సూచనలు పాటించి పైన తెలిపిన సరియగు ప్రత్యామ్నాయ మార్గాలలో ప్రాయానించి పోలీసులకు సహకరించ గలరని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా నగర ప్రజలకు మనవి చేసారు.

# తొలగించిన విద్యుత్తును పునరుద్ధరించి లిఫ్టుల ద్వారా చెరువులు నింపాలి...వామపక్ష పార్టీల డిమాండ్

**గరిడేపల్లి అక్షిత న్యూస్.**

నిర్బంధంగా లిఫ్ట్ ఇరిగేషన్ విద్యుత్తును తొలగించి తూముల దగ్గర పోలీసు బలగాలు ఉపయోగించి బలవంతంగా పాలేరుకు నీరు తరలించడం అన్యాయమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మెదరమట్ల వెంకటేశ్వరరావు, ఎంఎల్ పార్టీ న్యూ డెమోక్రసీ డివిజన్ నాయకులు పోటు లక్ష్మయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు డిమాండ్ చేశారు. గురువారం వెలిదండ గ్రామంలోని ఎన్ఎస్పి కెనాల్ పైన సిపిఎం. డెమోక్రసీ పార్టీల ఆధ్వర్యంలో రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాల్వ ద్వారా ఈ ప్రాంతంలో చెరువులు కుంటలు నీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తొలగించిన విద్యుత్తును పునర్ధరించి తక్షణమే లిఫ్టుల ద్వారా చెరువులు, కుంటలు నింపాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ఎస్పి అధికారులు ఏకపక్షంగా పాలేరుకు నీరు తరలించడం సరైన కాదని అన్నారు. భూగర్భ జలాలు అడుగంటి గ్రామాల్లో మంచి నీటి కొరత తీవ్రంగా ఉందని ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన లిఫ్టుల ద్వారా చెరువులు, కుంటలు నింపి ప్రజల దాహత్తిని తీర్చాలని వారు కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో న్యూడెమోక్రసీ నాయకులు మేకల కనకారావు, నందిగామ సైదులు, కామల్ల నవీన్, ఎల్లావుల సైదులు, శ్రీకాంత్, యానాల సోమయ్య, వట్టెపు సైదులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

## మిషన్ ప్రైమరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఘనంగా ఫేర్వెల్ డే వేడుకలు



**నకిరేకల్, అక్షిత ప్రతినిధి:**

కేతపల్లి మండలంలోని భీమవరం గ్రామంలో మిషన్ ప్రైమరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఘనంగా ఫేర్వెల్ డే వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం సిస్టర్ మరియ సుజాత మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని విద్యార్థిని విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో శ్రమిస్తే అద్భుతాలు సాధించవచ్చు అని తెలియజేశారు నేర్చుకున్న విద్య శాశ్వతంగా ఉంటుందని విద్యార్థులు బాధ్యత యుతంగా శ్రమించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. మా పాఠశాల విద్యార్థిని విద్యార్థులు వివిధ ఆటల పోటీల కాంపిటీషన్లో గెలుపొంది ఛాంపియన్షిప్ సాధించారని విద్యార్థులు ఇలా అన్ని రంగాల్లో రాణిస్తున్నందుకు కృషి చేసిన తల్లిదండ్రులకు, యాజమాన్యానికి, పాఠశాల అధ్యాపక బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ సందర్భంగా పాఠశాలలో కల్చరల్ ప్రోగ్రామ్స్ లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులను అభినందించారు.

# ఈత కొడుతూ ప్రమాదవశాత్తు యువకుడి మృతి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

ఏనుమాములలోని ముసలమ్మ కుంటలో ఎంహెచ్ నగర్ కు చెందిన ఇద్దరు యువకులు మేస్త్రి పని చేసుకుని సాయంత్రం సరదాగా ఈత కొడుతుండ గా దుప్పటి రంజిత్ కుమార్ తండ్రి సుధాకర్ వయసు 28 సంవత్సరాలు కులం ఎస్సీ మాదిగ అనే యువకుడు ఈత కొడుతూ కుంట మధ్యలోకి వెళ్లి ప్రమాదవశాత్తు నీట మునిగి చనిపోయాడు గురువారం సుమారు ఆరు గంటలకు మృతుడి శవము కుంటలోని నీటిపై తేలగా మృతుని భార్య అయిన దుప్పటి కీర్తన ఫిర్యాదు మేరకు ఏనుమాముల పోలీస్ వారు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.






# పువ్వాడ ఉదయ నగర్ సర్వే నెంబర్ 192 లో భూదందాలు

**-ఇందిరమ్మ ఇళ్లలో కూడా మాయ**

**-2009లో జారీ చేసిన పట్టా ప్లాట్ నెంబర్ 253**

**-2017 లో ఇదే నెంబర్ తో మరో పట్టా జారీ**

**-జిల్లాలో జరిగిన భూ అక్రమాలపై నిజ నిర్ధారణ కమిటీని వేయాలి**




**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కెవి కృష్ణారావు ఖమ్మం ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వం బీఆర్ఎస్ పాలనలో పువ్వాడ ఉదయ నగర్ 192 సర్వే నెంబర్ లో అనేక భూదందాలు కొనసాగిన విషయమై అనేక కథనాలు వెలుగు చూస్తున్నప్పటికీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వీటిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విస్మయాన్ని కలిగిస్తోందని దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి ప్రతిష్టాత్మక పథకం ఇందిరమ్మ కింద జారీ చేసిన ఇళ్ల విషయంలో కూడా బీఆర్ఎస్ హయాంలో మాయ చేశారని ఆరోపించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు హామీలు ఇచ్చిన విధంగా అనేక భూ అక్రమాలపై నిస్పక్షపాత విచారణ నిర్వహించి దోషులకు శిక్షిస్తామని ఆ భూములను స్వాధీనం చేసుకొని నిజమైన లబ్ధిదారులకు అందజేస్తామని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు.ప్రస్తుతం ఖమ్మం జిల్లాలో ముఖ్యంగా జిల్లా కేంద్రం జిల్లా కేంద్రం చుట్టుపక్కల జరిగిన భూభాగోతంపై అనుకున్న విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులు వేగంగా కదలడం లేదనే విమర్శలు వస్తున్నాయని పేర్కొన్నారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అండదండలతో ఆయన పిఏ కిరణ్ అనేక విషయాలలో తల దూర్చి షాడో మంత్రిగా పేరుగాంచారని ఇలా అనేక ఆరోపణలు విమర్శలు ఉన్నప్పటికీ ప్రస్తుత మంత్రులు అధికారులు ఈ విషయంపై ఎలాంటి కార్యాచరణ చేపట్టారు ? అనేది స్పష్టం చేయాలన్నారు. పీఏ కిరణ్ కన్నుసన్నల లో పువ్వాడ ఉదయ నగర్ సర్పంచ్ రవి ఆయన సోదరుడు రాంబాబు పువ్వాడ ఉదయ్ నగర్ లో అనేక భూములను కబ్జా చేయడంతో పాటు వాటిని అమ్ముకొని నిజమైన పేద లబ్ధిదారులకు అన్యాయం చేశారని ఆరోపించారు.ఈ విషయమై అనేక పత్రికలలో ఎన్నో కథనాలు వచ్చినప్పటికీ అధికారులు వీటిపై దృష్టి సారించినట్లు కనిపించడం లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పోయి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటికీ వీరి దందాలు పువ్వాడ ఉదయ నగర్ లో ఇంకా కొనసాగుతుండటం గర్హనీయమన్నారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో కూడా వీరి మాయ వీళ్ల అక్రమాలకు పరాకాష్ట అని దుయ్యబట్టారు. ఖమ్మం జిల్లాలో జరిగిన ఇటువంటి అనేక భూ అక్రమాలపై నిజాయితీగాన కమిటీ వేయాలని డాక్టర్ కేవి కృష్ణారావు డిమాండ్ చేశారు.2009లో తాడోజు నాగమణి (భర్త వెంకటాచారి) ప్లాట్ నెంబర్ ఏ / 253 తో సర్వే నెంబర్ 192 లో ఇందిరమ్మ ఇళ్ల పట్టాను తీసుకున్నారు. కాగా ఇదే ఇంటి నెంబర్ తో 2017 లో అనగా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వేరే వారి పేరును చేర్చారు. ఇక్కడ వారు నిర్మాణం కూడా సాగించారు.ఈ విషయమై అర్బన్ తాసిల్దార్ తో పాటు ఎంపీడీవోలు ఆర్డీవోలు సీ పీ జిల్లా కలెక్టర్ కు సైతం ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం దక్కలేదన్నారు.కొత్త ప్రభుత్వం కొత్త మంత్రుల హయాంలోనైనా తనకు న్యాయం జరుగుతుందని నమ్ముతున్నట్లు బాధితుడు తాడోజు వెంకటాచారి ప్రెస్ క్లబ్ లో ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి బానోతు భద్రు నాయక్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ షేక్ నజీమా సావిత్రి మాత సైన్యం జిల్లా కన్వీనర్ ఉపేంద్రబాయి లు మాట్లాడుతూ ఈ భూఅక్రమాల వెనుక అధికారుల పాత్ర పై కూడా విచారణ నిర్వహించి వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పట్టాలు పొందిన పేద వర్గాలకు అన్యాయం జరగకుండా వారూ నిరాశ్రయులు కాకుండా నిజమైన లబ్ధిదాలను గుర్తించి స్వాధీనం చేసుకుంటున్న ప్లాట్ల ను వారికి కేటాయించి న్యాయం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో ఐక్యవేదిక కో-కన్వీనర్ రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పోట్ట వారి వివాహ మహోత్సవ వేడుకల్లో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, భేరీ రామచందర్ యాదవ్



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు, బచ్చుగూడేం గ్రామం శ్రీ పద్మావతి ఫంక్షన్ హాల్ లో శ్రీమతి పోట్ట లక్ష్మి కీర్తిశేషులు శ్రీ అనిత - అంభయ్య కుమార్తె యోగా శిక్షకురాలు లావణ్య తో పోట్ట పోచయ్య యాదవ్ ల కనిష్ట పుత్రుడు మల్లేష్ యాదవ్ వివాహము బోడి బాలమణి కీర్తిశేషులు బోడి నీలయ్య యాదవ్ ల పుత్రిక భానుప్రియ తో ఈరోజు ఉదయం 10:30 గంటలకు జరిగింది. ఈ వివాహ మహోత్సవం వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మరియు బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ నూతన దంపతులు ఇద్దరు సుఖ సంతోషాలతో కలిసిమెలిసి ఆదర్శంగా బతకాలని దీవించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వీరేశం గౌడ్, అందెల సత్యనారాయణ, సభ్యులు బంధుమిత్రులు పాల్గొని ఆశీర్వదించారు గడ్డం రవి యాదవ్, కొయ్యడ లక్ష్మణ్ యాదవ్, అందెల కిషోర్ యాదవ్, బ్యాగరి రాజు, మధు యాదవ్, సురేష్, మహేష్, గణేష్, శివ, అశోక్, రఘు, మరియు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలుగా అమ్రాజ్ భాగ్యలక్ష్మి....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా, బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలుగా అమ్రాజ్ భాగ్యలక్ష్మినీ, నియమిస్తున్నట్లు జనగామ జిల్లా మహిళా అధ్యక్షురాలు బడికే ఇందిరా, జిల్లా డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన పై నమ్మకంతో మహిళా అధ్యక్షురాలు బడికే ఇందిరా, జిల్లా డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి, బచ్చన్నపేట మండల ఇన్చార్జ్ నూకల బాల్రెడ్డి, ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్యలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత 20 సంవత్సరాలుగా పార్టీ కోసం, కష్టపడినందుకు గుర్తించి, పదవి ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ గ్రామాన పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని, ఇప్పుడు జరగబోయే పార్లమెంటు ఎంపీ ఎలక్షన్లో మహిళలను ఎంతో చురుకైన పాత్ర పోషిస్తామని ప్రభుత్వ పథకాలను గ్రామాల్లో ప్రతి మహిళకు అందే విధంగా కృషి చేస్తానన్నారు, భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి జనగామ నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీ వచ్చే విధంగా మహిళలమంతా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొడవటూరు సిద్ధులగుట్ట చైర్మన్ గాలి కృష్ణ, ఈదులకంటి వెంకటరెడ్డి, బందారం క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.



# మెరుగైన విద్యుత్ సరఫరాకై 5ఎంవిఏ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు

**నేడు ఉదయం 8 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం**

**ఎడిఇ రవికుమార్**

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ ఒన్ టౌన్ పరిధిలోని విద్యుత్ సబ్ స్టేషన్ లో ఎక్స్ట్రా నూతనంగా 5 ఎంవిఏ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుకై ఈ నెల 5న ఉదయం 8 గంటల నుండి 12 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు మిర్యాలగూడ విద్యుత్ సబ్ డివిజన్ ఎడిఈ కోడిరెక్క రవికుమార్, మిర్యాలగూడ ఒన్ టౌన్ ఎఈ వెంకట్ రెడ్డి తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ మిర్యాలగూడ టౌన్ వన్ సబ్ స్టేషన్ పరిధిలో 2 పవర్ ట్రాన్స్ఫార్మర్లు 8 ఎంవిఏ ఉన్నవి వీటికి సంబంధించిన లోడు కన్నా ఎక్కువ విద్యుత్ వినియోగదారుల సర్వీస్ కనెక్షన్లు అధికంగా ఉండటం వినియోగదారులు కరెంటు ఎక్కువగా వాడకం ఉండటం వలన, వినియోగదారు లకు ఇబ్బంది కలగకుండా నాణ్యమైన విద్యుత్ సర ఫరాకై ఎక్స్ట్రా 5 ఎంవిఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ నూతనంగా ఏర్పాటు





చేయడం జరుగుతున్నందున విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని వినియోగదారులు వ్యాపారస్తులు పరిశ్రమ దారులందరు సహకరించాలని కోరారు. విద్యుత్ వినియోగదారులకు సంబంధించిన బంగారుగడ్డ, ఇస్లాంపురం, డాక్టర్స్ కాలనీ, విద్యానగర్, సీతారాంపురం, అశోక్ నగర్, సంతోష్ నగర్, శాంతినగర్, కృష్ణకాలనీ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు అందరూ వినియోగదారులు సహకరించాలని కోరారు.



# మోడిఫైడ్ సైలెన్సర్లపై ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్

## -వింత శబ్దకాలుష్యం కలిగించే
## 79 సైలెన్సర్లు తొలగింపు
## -ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ద్విచక్ర వాహనాలకు మోడిఫైడ్ సైలెన్సర్లు అమర్చిన వారిపై ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఖమ్మం నగరంలో ఇటీవల కాలంలో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో మోడిఫైడ్ సైలెన్సర్లతో నడిపే వాహనాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. కొందరు యువత ద్విచక్ర వాహనాలకు సంబంధిత సంస్థ ఇచ్చిన సైలెన్సర్లను మార్పుచేసి.. అధిక శబ్దం వచ్చే వాటిని అమర్చుతున్నారని దీని వల్ల విపరీతమైన ధ్వని కాలుష్యం ఏర్పడడంతో పాటు ప్రజలు భయభ్రాంతులు కలిగేలా రోడ్లపై అకస్మాత్తుగా వింత శబ్దాలు చేయడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పలు ఫిర్యాదు వస్తున్నాయని అన్నారు. మరి కొందరు వాహనాల హారన్లను సైతం అదే తరహాలో అమర్చుతున్నారని అటువంటి వారి ఆట కట్టించేందుకు ట్రాఫిక్ పోలీసు దృష్టి సారించి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలకు సిద్ధమైందని అన్నారు.మోడిఫైడ్ సైలెన్సర్ల వరకూ తొలగించి ఒక్కో వాహనదారుడికి రూ.1,000 జరిమానా విధిస్తున్నామని ఇకపై ధ్వని కాలుష్యాన్ని కల్గించే వాహనాన్ని సీజ్ చేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ముందుగా సంబంధిత వాహనానికి ఉన్న మోడిఫైడ్ సైలన్సర్ను తొలగించి జరిమానా వేసి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. తొలగించిన సైలెన్సర్ల స్థానంలో ఆ సంస్థ ఇచ్చిన పొగగొట్టాలని అమర్చాలని సూచిస్తున్నామని పెర్కొన్నారు.ఈ డ్రైవ్లు ఇంకా కొనసాగుతాయని





నిబంధనలు అతిక్రమించి తరచూ ఇలాంటి చర్యలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని అన్నారు.అదేవిధంగా లైసెన్సు నంబర్ ప్లేట్ నంబర్ సక్రమంగా లేని నంబర్ ట్యాంపారింగ్ కలిగిన నంబర్ తుడిపివేసిన వాహనాలను గుర్తించేందుకు తనిఖీలు చేస్తున్నామని పట్టుబడిన వాహనాలపై అయా పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ మోహన్ బాబు ఎస్సై రవి సాగర్ పాల్గొన్నారు.

# శెట్టిపాలెం ఉమామహేశ్వర ఆలయ అధ్యక్షుడుగా బుసిరెడ్డి వెంకట్ రెడ్డి

**వేములపల్లి, అక్షిత ప్రతినిధి:**



వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామంలోని ఉమా మహేశ్వర ఆలయ కమిటీ అధ్యక్షుడుగా బుసిరెడ్డిని ఎన్నుకోవడం జరిగింది. దేవాలయంలో జరిగిన సమావే శంలో ఆలయ పరిపాలనా కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షుడు బుషిరెడ్డి వెంకట్ రెడ్డి, ప్రధాన కార్య దర్శి దుపాటి శ్రీను, కోశాధికారి వనం లక్ష్మినర్సు, ఉపాధ్యక్షుడు మజ్జిగపు రామిరెడ్డి, సభ్యులుగా పెదమాం వెంకన్న చంటి పల్లా సైదులు,చల్లబొట్ల సైదిరెడ్డి, నారబత్తుల పవన్, రెనికుంట్ల వెంకన్న,నక్క జానకి రాములు, దేవరశెట్టీ అనిల్ కుమార్, చిరుమర్రి ప్రభాకర్, కంచర్ల వెంకటరెడ్డి, బోలెద్దు వెంకన్న, పెదమాం వెంకన్న, నిమ్మల వెంకన్న,కోనేటి ఆశోక్ కొడిరెక్క పకీరయ్య, గౌరవ అధ్యక్షులుగా చల్లబొట్ల సైదమ్మలను ఎన్నుకోవడం జరిగంది.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పల్లా వీరయ్య, మాజీ ఎంపిటిసి చిరుమర్రి పద్మ రమణయ్యతో పాటు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఉగాది వేడుకకు సీఎం రేవంత్ రెడ్డి ని ఆహ్వానించిన ఎన్ ఎస్ యూ ఐ, హెచ్ సి యూ విద్యార్థులు

**శేరిలింగంపల్లి : అక్షిత ప్రతినిధి...**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఎన్ ఎస్ యూ ఐ విద్యార్థులు సీఎం రేవంత్ రెడ్డిని మర్యదపూర్వకంగా కలిశారు. ఎన్ ఎస్ యూ ఐ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ సీఎం నివాసంలో గురువారం కలిసి, హెచ్లో సి యూ లో నిర్వహించే ఉగాది వేడుకలకు రావాలని ఆహ్వానించారు. అనంతరం వేడుకలకు సంబంధించిన పోస్టర్ను సీఎం చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యూ ఐ హెచ్ సి యూ ఇంచార్జ్ అజయ్, ప్రెసిడెంట్ నేహా జయరాజ్ కోఆర్డినేటర్ పట్లోళ్ల శ్రీరామ్ యాదవ్, షరీఫ్, రచన, సునీల్ తదితరులు పాల్గొన్నారు.




# ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం, కొనుగోలు కేంద్రాలు ప్రారంభం...

## జిల్లా వ్యవసాయ అధికారి
## వినోద్ కుమార్...
## స్థానిక తహసిల్దార్ విశాలాక్షి....



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని బచ్చన్నపేట మండలంలోని వ్యవసాయ మార్కెట్ కేంద్రం వద్ద బచ్చన్నపేట మండలంలోని వ్యవసాయ మార్కెట్ కేంద్రం వద్ద జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్, తాసిల్దార్ విశాలాక్షి, ఎంపీడీవో రఘురావ ుకృష్ణ, ఏపీఎం నాగేశ్వరరావులు ప్రారంభించారు. అనంతరం పోచన్నపేట, నారాయణపురం, సాల్వాపూర్, గంగాపూర్, బసిరెడ్డిపల్లిలో ప్రారంభించారు. కనీస మద్దతు ధరపై రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని వారు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కనీస మద్దతు ధరపై (%ూ% గ్రేడ్ – 2203, కామన్ గ్రేడ్ – 2183) రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా టోకెన్ పద్ధతి ద్వారా సేకరించాలన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ధాన్యం తేమ శాతం (17%) ఉండేలా చూసుకోవాలన్నారు. వేయింగ్ మెషీన్ లు, ప్యాడీ క్లీనర్లు, గన్నీ బ్యాగులను సరిచూసుకోవాలని, వాటిని సరైన విధంగా నిర్వహించాలని సూచించారు. అదే విధంగా వేసవి దృష్ట్యా రైతులకు, నిర్వాహకులకు, సిబ్బందికి ఎటువంటి ఇబ్బంది లేకుండా తాగునీరు, నీడ, షెడ్లు, టెంట్లు, కుర్చీలు తదితర మౌలిక సదుపాయాలను కల్పించాలన్నారు. అలాగే కొనుగోలు కేంద్రాల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఏదైనా సమస్య ఉంటే మా దృష్టికి తీసుకురావాలని కోరారు.



# పట్టభద్రుల ఓటర్ల తుది జాబితా విడుదల

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్.**

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

వరంగల్, ఖమ్మం, నల్గొండ ఎం.ఎల్.సి ఎన్నికల నేపథ్యంలో పట్టభద్రుల ఓటర్ల తుది జాబితాను గురువారం ప్రచురించబడినదని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఎం.ఎల్.సి. ఎన్నికల నేపథ్యంలో ఇప్పటివరకు జిల్లాలోని రెవెన్యూ డివిజన్ల వారీగా సూర్యాపేటలో 26059, కోదాడ 12120, హుజూర్ నగర్ 13111 మొత్తం 51290 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉన్నారని కలెక్టర్ తెలిపారు. సూర్యాపేటలో 31 పోలింగ్ కేంద్రాలు, కోదాడ 22 , హుజూర్ నగర్ 18 పోలింగ్ కేంద్రాలు జిల్లాలో మొత్తం 71 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.

# రాష్ట్ర స్థాయి జిజ్ఞాస పోటీలలో కెఎన్ఎమ్ విద్యార్థులు




**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

కళాశాల విద్యాశాఖ నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి జిజ్ఞాస పోటీలలో కెఎన్ఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. గణితశాస్త్రం విభాగం విద్యార్థులు అప్లికేషన్స్ ఆఫ్ డిఫరెన్షియల్ ఈక్వేషన్స్ అనే అంశం పైన చరిత్ర శాఖ విద్యార్థులు నాగార్జునసాగర్ వద్ద బౌద్ధమత స్థలాలు అనే అంశంపై ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.భిక్షమయ్య జిజ్ఞాస పోటీలలో కళాశాలకు చెందిన విద్యార్థులు రెండు సబ్జెక్టులలో ప్రజెంటేషన్ ఇచ్చి సర్టిఫికెట్స్ అందుకున్న గణిత శాస్త్రం, చరిత్ర విద్యార్థులను ,చరిత్ర ఉపన్యాసకులు నర్సింగ్ కోటయ్య, గణిత శాస్త్ర ఉపన్యాసకులు నాగ, రేఖా, రాణిలను అభినందించారు.

# మల్లికార్జున స్వీట్స్ బేకరీని ప్రారంభించిన రంగన్న

**వేములపల్లి, అక్షిత ప్రతినిధి:**

మండలంలోని రావులపెంట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ మల్లికార్జున స్వామి స్వీట్స్ బేకరీని గురువారం మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వీట్స్ బేకరీలో వినియోగదారులకు శుచి శుభ్రతతో కూడిన రుచికరమైన నాణ్యమైన తిను పదార్థాలను అందించాలని కోరారు. ఒకప్పుడు పట్టణాల్లోనే స్వీట్స్ విక్రయించేవారని,ఈ ఆధునిక ప్రపంచంలో పల్లెల్లోస్వీట్స్ విక్రయించడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా స్వీట్స్ బేకరీ యజమాని మల్లికంటి నరేష్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి కందాల నాగిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బిరవెల్లి సతీష్ రెడ్డి, సురేష్, సుదర్శన్, సైదులు, శీను, లింగయ్య, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం వినియోగించుకోవాలి

## జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన





**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

లోక్ సభ ఎన్నికల సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘం గుర్తించిన అత్యవసర సేవలు అందించే శాఖల ఉద్యోగులందరు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన అన్నారు. గురువారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం దిరంలో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం ఉన్న ఎఫ్ సి ఐ,బి ఎస్ ఎన్ ఎల్ రైల్వే, వైద్య ఆరోగ్య, ట్రాన్స్పోర్ట్,టి ఎస్ ఎస్ పి డి సి ఎల్, పౌరసరఫరాలు, ఎక్సయిజ్,పోలీస్, ఫైర్, ఇంటలిజెన్స్, ఐఅండ్ పిఆర్ శాఖల నోడల్ అధికారులతో పోస్టల్ బ్యాలెట్ పై సమీక్షించారు. పై శాఖల అధికారులందరు వారి నియంత్రణలో పని చేసే ఉద్యోగులందరికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం వినియోగించుకునేందుకు వెంటనే ఫారం-12 -డి ని అందజేసి ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పాలని అన్నారు.ఏ ఒక్క ఉద్యోగి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం గురించి తమకు తెలియదని చెప్పకూడదన్నారు. ఫారం -12 పొందిన ఉద్యోగులందరు వారి ఎన్నికల డ్యూటీ ఆర్డర్,ఓటరు గుర్తింపు కార్డ్ పూర్తి వివరాలతో,మీడియా ప్రతినిధులైతే ఎన్నికల సంఘం జారీ చేసిన అథారిటీ లెటర్ జతచేసి సంబంధిత నోడల్ అధికారికి నిర్దేశించిన సమయంలో సమర్పించి ధ్రువీకరణ పొంది సంబంధిత ఏఆర్ ఓ %శ్రీ%కు సమర్పించాలని చెప్పారు.పోస్టల్ బ్యాలెట్ పోస్ట్ ద్వారా వేసే ఓటు కాదని, ప్రత్యేకంగా ఏర్పాటు చేసే ఫెసిలిటేషన్ కేంద్రాలకు ఉద్యోగి స్వయంగా వెళ్లి ఓటు వేయాల్సి ఉంటుందని తెలిపారు.పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకొనే ఉద్యోగుల వివరాలన్నీ ఎక్సెల్ షీట్ లో పొందుపరచాలని జిల్లా నోడల్ అధికారిణి ని ఆదేశించారు. పోస్టల్ బ్యాలెట్ విషయంలో ఎవరు నిర్లక్ష్యం వహించవద్దని చెప్పారు. డిఆర్ ఓ డి.రాజ్యలక్ష్మి, పోస్టల్ బ్యాలెట్ జిల్లా నోడల్ అధికారిని వి.శ్రీదేవి, ఆయా శాఖల పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారులు హాజరయ్యారు .

# బీఆర్ఎస్ నేతకు మాతృ వియోగం

## జడ మట్టయ్యను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు





**వేములపల్లి, అక్షిత ప్రతినిధి:**

వేములపల్లి మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు జడ మట్టయ్య మాతృమూర్తి జడ లింగమ్మ (69) గురువారం మృతి చెందారు. కొద్దిరోజుల నుంచి తెలంగాణ రాష్ట్రంలో మండుతున్న ఎండల తీవ్రత కారణంగా అస్వస్థతకు గురై జడ లింగమ్మ చనిపోయినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. స్థానిక నేతల ద్వారా విషయం తెలుసుకున్న మిర్యాలగూడ నియోజకవర్గమాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు వేములపల్లి గ్రామానికి చేరుకొని జడ లింగమ్మ భౌతిక కాయాన్నిసందర్శించిపూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి,తాజా మాజీ సర్పంచ్ చిర్ర మల్లయ్య యాదవ్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ కట్ట మల్లేష్ గౌడ్,గ్రామశాఖ అధ్యక్షులు నాగవెల్లి శంకర్,మండల బిసి సెల్ అధ్యక్షులు ఉగ్గే మునిశ్వర్ రావు,నాయకులు పందిరి ప్రతాప్, కాట్రగడ్డ రాజగోపాల్ రావు, నాగవెల్లి యాదగిరి, అమరారపు తిరుమలేష్, పుట్టల సందీప్, దైద జాన్సన్,రావులపెంట ఎంపీటీసీ నంద్యాల శ్రీరామ్ రెడ్డి, పాల్వాయి శంకర్, మజ్జిగపు సుధాకర్ రెడ్డి, దైద ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బచ్చన్నపేటలో బి ఆర్ ఎస్ పార్టీకి షాక్...

**జనగాం, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని నాగిరెడ్డిపల్లి బి ఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గొల్లపల్లి మల్లేష్, కొడవటూర్ ఉపసర్పంచ్ మల్లం శ్రీశైలం... ఆ పార్టీకి రాజీనామా చేసి, జనగామ ఇంచర్జ్,డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ స్టేట్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్, మండల సీనియర్ నాయకులు అల్వాల ఎల్లయ్య, ఈదులకంటి వెంకట్ రెడ్డి, బందారం క్రాంతి కుమార్, కొడవటూరు గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లం శ్రీను, ప్రధాన కార్యదర్శి పాకాల చిరంజీవి, నాగిరెడ్డిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు కుక్కల రాములు,గ్రామ నాయకులు భాస్కర్ రెడ్డి, తిరుపతి,బాబు, శ్రీకాంత్, హరి కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆంజనేయులు వైద్య చికిత్స కోసం సి.ఎం రిలీఫ్ ఫండ్ పత్రం అందజేత ..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

వివేకానంద నగర్ డివిజన్,రాజీవ్ గృహకల్ప నివాసితులు సిహెచ్ ఆంజనేయులు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ని సంప్రదించగా ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేయించి ద్వారా మంజూరైన 1,30,000/- ఒక లక్ష యాభై ముప్పై వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన సి.ఎం.ఆర్.ఎఫ్ ఎల్.వో.సి మంజూరి పత్రాలను నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులతో కలిసి బాధితుడికి అందించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్.